## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَیَوۡمَ نَحۡشُرُہُمۡ جَمِیۡعًا ثُمَّ نَقُوۡلُ لِلَّذِیۡنَ اَشۡرَکُوۡۤا اَیۡنَ شُرَکَآؤُکُمُ الَّذِیۡنَ کُنۡتُمۡ تَزۡعُمُوۡنَ (الانعام:23)

**అనువాదం:** వారందరిని మేము సమావేశపర్చిననాడు, అల్లాహ్‌కు సమానులుగా చేసుకొనిన వారితో ఇట్లడుగుదుము. మీ ఆ అల్లాహ్ సమాను లెక్కడున్నారు? వారిని మీరు (అల్లాహ్‌కు సమానులుగా) అనుమానించి యుండిరిగదా!.

**(అన్ఆమ్: 23).**

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR** Qadian

www.akhbarbadrqadian.in

సంపుటి: **7**

సంచిక : **9**

వార్షిక చందా 575/-రూ॥

**03 మార్చి, 2022 క్రీ, శ. 29 రజబ్ 1443 హి, ఖ. 03 అమాన్, 1401 హి, శ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## ఒకవేళ వారు ఈ పర్వతాన్ని కదలమని ఆదేశించినచో ఆ పర్వతము కదిలిపోతుంది.అంతటి మహత్యమును వారిలో చూస్తున్నాను

హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశములు:

మరల ఇలా తెలిపారు: "రాత్రింభవళ్ళు ముసల్మానులను కలిమే తయ్యాబాను పఠించమని ప్రోత్సహించడం, ప్రత్యేక శ్రద్ధను కనబర్చడానికి గల కారణం అలా పఠించకుండా ఉన్నచో వీరత్వం జనించదు. మానవుడు లా ఇలాహ ఇల్లల్లాహు అని పఠించినచో ఆ సమయంలో మానవులందరిని, ఇతర వస్తువులను, అధికారులను, పాలకులను, శత్రువులను మరియు మిత్రువుల శక్తి సమార్థ్యములను వీడి మానవుడు కేవలం అల్లాహ్‌నే చూస్తున్నాడని, అతడు కాకుండా మిగిలినవన్నియు అతని దృష్టిలో నిష్ప్రయోజనమైనవని అర్థం. కావున వీరత్వం మరియు ధైర్య సాహసలతోనే తన పనులను కొనసాగిస్తుంటాడు. ఏ భయపెట్టువాడు కూడ అతనిని భయపెట్టలేడు.

దివ్యదృష్టి:

దివ్యదృష్టి కూడ ఒక సాధనమే. ఏ విధముగానైతే ఒక యూదుడు హజ్రత్ రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లంను చూడగానే మీలో ప్రవక్తుత్వ లక్షణాలు ఉన్నాయని తెలిపాడో అదే విధముగా వాగ్వివాధనల సమయంలో క్రైస్తవులు హజ్రత్ రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో వాధించకుండా దూరంగా ఉన్నారు. ఎందుకనగా వారి మంత్రి ఇలా అన్నాడు. ఒకవేళ వారు ఈ పర్వతాన్ని కదలమని ఆదేశించినచో ఆ పర్వతము కదిలిపోతుంది. అంతటి మహత్యమును వారిలో చూస్తున్నాను అని వారి మంత్రిగారే చెప్పాడు.

మరల ఇలా తెలిపారు: ఒకవేళ ఎవరి ఆంతరంగికంలోనైన ఏ కొద్ది ఆధ్యాత్మికత ఉన్నా కూడ అతడే నన్ను ఆమోదించును.

దైవ గ్రంథ బోధనలను వ్రాయాలనే ఆకాంక్ష:

మరల ఇలా తెలిపారు: " ఒక దైవ గ్రంథాన్ని అనుసరించి బోధనలతో కూడిన ఒక పుస్తకాన్ని రచించాలని మరియు మౌల్వీ ముహమ్మద్ అలీ ఆ పుస్తకాన్ని అనువాదించాలని కోరుకుంటున్నాను. ఆ పుస్తకం మూడు భాగాలలో ఉండును. మొదటి భాగంలో మనపై అల్లాహ్ తాలా యొక్క విధులు ఏమిటి?. రెండవ భాగంలో తన స్వీయ హక్కులు ఏమిటి?. మూడవది మానవజాతిపై మనకు ఎలాంటి హక్కులు ఉన్నాయి?"

మరల ఇలా తెలిపారు: ప్రవక్తుత్వం నూరుల్ అలా నూర్‌గా ఉన్నది. హుజూర్ (స) ఒక సూర్యుడు. కాని ఆ తరువాత కాలంలో దైవ జనుల ద్వారా వెలువడిన మహత్యములు, అద్భుతాలు అవి తనలో పరిశోధన శక్తిని కల్గియుండవు. వాటిని గూర్చిన సరైన చారిత్రాత్మక ఆధారాలంటూ ఏమియు ఉండవు. ఈ క్రమంలోనే షేక్ అబ్దుల్ ఖాదర్ జీలాని రజి గారి మహత్యములు వారు గతించిన 200ల సంవత్సరాల తరువాత లిఖించారు. అదియేగాకుండా వారికి శత్రువులతో వాగ్వివాధనలు చేయు అవకాశం లభించలేదు. పైగా మనకు ఎదురవుతున్నట్లుగా వారికి ఎలాంటి విపత్తులు ఎదురుకాలేదు.

ఈ విశ్వమంతయు ఒకే అనుబంధంతో ముడివేయబడింది. కావున ఒకటి మరోకదానిపై ఆధారపడి ఉన్నాయి. మానవ సృష్టియే ముఖ్య లక్ష్యం. జంతువులే వారి మొదటి ఆహారం.

గత సంచిక తరువాత

ఇవన్నియు రాత్రి, పగలు మరియు సూర్చచంద్రులు, నక్షత్రాల ప్రభావంతో పెరిగి పెద్దవి అయినాయి. మరోవైపు వీరి జీవనాధారము సముద్రముపై ఆధారపడి యున్నది. అందులో నీటి నిలువులు గలవు. అందులోని నీరు పరిశుభ్రపర్చిన తరువాత మానవులకు అందజేయడం జరుగుతుంది. ఆ సముద్రాలను వాటి స్థితిలోనే స్థిరముగా ఉంచడానికి పర్వతాలు మూలము. వాటి నుండే నీటి చెలిమలు వెలువడుతుంటాయి. వాటి నుండి నదుల రూపంలో నీరు ప్రవహిస్తూ ఉంటుంది. ఆ నీరు ఒక ప్రత్యేకమైన మార్గంను అనుసరిస్తూ తిరిగి సముద్రంలోనే కలుస్తుంది. అంతేగాని భూమండలం మానవుల నివాస యోగ్యముగా ఉండకూడదని ఆ నీరు భూభాగంపై ఏ మాత్రం విస్తరించదు. ఈ ప్రక్రియలన్నింటిని చూసినచో ఒక స్పష్టమైన ఫలితము వెలువడుతుంది. ఆదేమనగా ప్రపంచంలో ఉన్నటు వంటి ప్రతీది మరొకదానితో ముడిపడి యున్నది. ఈ ప్రపంచం స్వయం ప్రతిపత్తిగల వస్తువు సముధాయాల నిలయం కాదు. ఒక విధముగా చూసినచో అవి ఒక గొలుసుకు చెందిన లింక్‌లు గానే కనిపిస్తుంటాయి. ఒకవేళ ఒక లింక్‌ను వేరు చేసిన కూడ అది గొలుసుగా ఉండదు. అదే విధముగా ఈ విశ్వంలో ఒక వస్తువును తీసివేసినచో ఈ విశ్వమంతయు వినాశనమగును. సముద్రాలను ఎండబెట్టినచో నీరు అంతమగును. నదులు ఎండబెట్టినచో సముద్రాలు ఎండిపోతాయి. అదే విధముగా నదుల ప్రవాహ దిశలను కనుమరుగు చేసిన ఈ భూతలమంతయు నీటితో నిండిపోవును. ఫలితముగా ఈ భూమండలం నివాస యోగ్యముగానే ఉండదు. ఒకవేళ పర్వతాలను ఇసుక దిన్నెలుగా మార్చినచో భూమండలంపై భూకంపాలు సంభవించును. (10వ పేజి)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు:

(1867) హజ్రత్ అనస్ రజియల్లాహ్ అన్‌హు ఇలా ఉల్లేఖించారు. వారు దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఆధారం చేసుకొని కథనాన్ని తెలిపారు: హుజూర్ (స) ఇలా తెలిపారు: మదీనా పవిత్రమైనది. ఈ ప్రాంతం నుండి ఆ ప్రాంతం వరకు మధ్యలో ఉన్న ఏ ఒక్క చెట్టును కూడ నరుకకూడదు. ఈ ప్రాంతంలో ఎలాంటి దురాచారములను ప్రారంభించరాదు. ఒకవేళ ఎవరైన ఏ దురాచారమునైన ప్రారంభించినచో అతనిని అల్లాహ్ మరియు అతని దేవదూతలు శపిస్తారు.

(1868) హజ్రత్ అనస్ రజియల్లాహ్ అన్‌హ్ ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు వచ్చారు. ఆపై మస్జిద్‌ను నిర్మించాలని ఆదేశించారు. మరల ఇలా అన్నారు: ఓ నజ్జార్ కుమారులారా! మీ నా నుండి ఈ భూమి యొక్క విలువను తీసుకోండి. అందుకు వారు మేము దాని విలువను ఎవరి నుండి తీసుకోము కాని ప్రతిఫలమును అల్లాహ్ నుండి తీసుకుంటాము అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హుజూర్ (స) అన్యారాధుల సమాధులను గూర్చి ఈ విధముగా ఆదేశించారు: కావున వాటిని త్రవ్వి అందులో ఉన్నటు వంటి ఎముకలను బయటికి తీశారు. పాడుబడిన భవనాలను గూర్చి ఆదేశించగా వాటిని చదును చేశారు. ఖర్జూర చెట్టను గూర్చి ఆదేశించగా, వాటిని నరికి వేశారు. మస్జిద్ ప్రాంతానికి ప్రాకారముగా ఆయా ఖర్జేరపు కొమ్మలతో తడికలను కట్టారు. (సహి బుఖారి, కితాబుల్ ఫజాయిల్ అల్ మదీనతు, సంపుటి 3, ప్రచురణ 2008)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

## దేవుని వైపు ఆహ్వానించుటకు నేడు ఉపయోగపడు ప్రచార సాధనాలు

25 ఫిబ్రవరి 2018వ తేదీన హుజూర్ అన్వర్ జామిఅహ్ అహ్మదియ్యహ్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తు ఇట్లనిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) సైరె రూహానీ అనే తమ పుస్తకములో ఇట్లు ప్రసంగించిరి. నేడు హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పతాకమును మసీహ్ లాక్కున్నాడు. మీరు మసీహ్‌తో తీసుకొని మరల ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అప్పగించవలెను. అనంతరం ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దానిని అల్లాహ్ తఆలాకు అప్పగించెదరు. ఇలా దేవుని రాజరికము ప్రపంచములో ఏర్పాటగును. కాని నేడు క్రైస్తవము తమ బలహీనత వైపు అడుగు వేస్తున్నది. అనగా వారితో కూడ ఒక పోటీ గలదు.

కాని దానితో పాటు నాస్తికము రూపంలో మరో ప్రమాదము ముంచుకొస్తున్నది. ఇతర మతస్తులు నేరుగా అల్లాహ్ తఆలాతో సంబంధమును పొందక, నేరుగా అల్లాహ్ తఆలాతో సంబంధమును చూడక మతము నుండి దూరమగుతున్నారు. వారిలో అనేకులు అధర్ములుగా మారిపోయారు. లేదా నాస్తికులుగా తయారైనారు. నేడు మీరే నాస్తికములను అంతమొందించవలసి వున్నది. దైవ ఏకత్వమును ఏర్పాటు చేయవలెను. దైవ ఏకత్వ స్థాపన కొరకు హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పతాకమును ప్రపంచములో ఎగురవేయవలెను. ప్రపంచమును ఈ జెండా నీడన చేర్చవలెను. గుండంలో పడకుండా ప్రపంచమును రక్షించవలెను. ప్రపంచమును అల్లాహ్ తఆలాకు దగ్గరగా చేయవలెను. ఈ లక్ష్యమును నెరవేర్చుటకు మీరు మీ జీవితములను సమర్పించారు. ఈ లక్ష్యమును చేరుకొనుటకు మీరు తమ సర్వ సామర్థ్యములు, శక్తులనుపయోగిస్తు ప్రచార మైదానములో కృషి చేయవలెను. కావున గుర్తుంచుకోండి. ఈ లక్ష్యమును చేరుటకు ఈ పని సులభతరంగా కాదు. అందుకే మీరు శ్రమించవలసి వున్నది. ఇందుకు నిర్విరామంగా కృషి చేయవలెను. ఇందుకు తమ పరిస్థితులలో ఒక విప్లవాత్మక మార్పు సృష్టించుకోవలెను.

**హుజూర్ అన్వర్ ఖుత్బా జుమా 10 మే 2019లో ఇట్లనిరి.**

ప్రపంచ పరిస్థితుల కొరకు తరచుగా దుఆలు చేస్తుండండి. చాలా వేగంగా అతిపెద్ద వినాశనము వైపు వెళ్తున్నది. ఈ వినాశనము నుండి రక్షించబడుటకు అల్లాహ్ తఆలా ప్రపంచానికి తెలివి తేటలు ప్రసాదించుగాక! ప్రజలు దేవుణ్ణి గుర్తింతురు గాక!

**హుజూర్ అన్వర్ దర్సుల్ ఖుర్ఆన్ 4 జూన్ 2019లో ఇట్లనిరి.**

అందుకే అల్లాహ్ తఆలా హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, వారి అలైహిస్సలాం ద్వారా విశ్వాసులకు ఇట్లు హితబోధ చేసెను. ఈ అన్యారాధన కాలములో, నాస్తికము ప్రబలుతున్న యుగంలో అల్లాహ్ తఆలా ఉనికి. అతని మహిమల గురించి ప్రపంచానికి తెలియజేయండి. ఇప్పుడీ కర్తవ్యము ముహమ్మదీయ మసీహ్ దాసులది. ఈ కర్తవ్యమును ఉత్తమ రీతిలో నెరవేర్చుటకు ప్రయత్నించండి. ప్రపంచము అల్లాహ్ తఆలాను గుర్తించే విధంగా చేయుటకు మనపై గొప్ప బాధ్యత మోపబడినది.

**హుజూర్ అన్వర్ ఖుత్బా జుమా 26 అక్టోబర్ 2018లో ఇట్లనిరి.**

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇట్లనిరి. ఈ కాలములో దైవ ప్రకోపము (దైవ శిక్ష) అవతరిస్తున్నది. హుజూర్ అన్వర్ ఇట్లనిరి. అధికారికంగా గణాంకాలు (Statistics) గలవు. గత వంద (100) సంవత్సరములలో సంభవించిన భూకంపములు, తుఫాన్లు, విపత్తులు అంతకుముందు ఎన్నడు రాలేదు.

ఇదేమిటి? దీనిని అర్థము చేసుకోవలసిన అవసరమున్నది. ప్రాపంచీకులు అర్థము చేసుకోలేరు. కాని మనము అర్థము చేసుకోవలెను. ఇది దైవ అసంతృప్తి వ్యక్తపరచుట అనబడును. ఈ విషయముల పట్ల హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) స్పష్టంగా హెచ్చరించారు. కావున మనము మన సంస్కరణ వైపు కూడ దృష్టి సారించవలసిన అవసరమున్నది. ఇతరులకు కూడ చెప్పవలెను. ఇది ఏదో సామాన్య విపత్తు కాదు. వీటి గురించి 100 సంవత్సరముల క్రితం భవిష్యవాణీలు చేయబడెను. దీని నుండి తప్పించుకొనుటకు ఏకైక మార్గము మానవుడు అల్లాహ్ తఆలాను ఆశ్రయించుటయే. ఇప్పటికి గుణపాఠం కలుగనిచో ఇక తప్పించుకొనుట కష్టమగును. వాస్తవానికి మానవుడు స్వయంగా తన కొరకు కష్టములను సృష్టించుకొనెను. ఒకరు మరొకరిపై యుద్ధములు చేశారు, హింసలకు పాల్పడ్డారు. వీటి అంతిమ ఫలితము ఇలాగే వెలువడును. అత్యంత క్రూరత్వము అల్లాహ్ తఆలా వద్దకు చేరుకున్నప్పుడు ఇలాగే జరుగుతుంది. క్రూరత్వము అంతిమ దశకు చేరుకున్నట్లు మనకు కనిపిస్తుంది. కాని అల్లాహ్ తఆలా కొంత గడువు ఇస్తుంటాడు. అల్లాహ్ తఆలా దృష్టిలో హింస శిఖర స్థాయికి చేరినప్పుడు అల్లాహ్ తఆలా ఆయా జాతులను నాశనము చేయును. ఎవరి గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఈ క్రింది విధంగా ఉపదేశించారో వారు మాత్రమే తప్పించుకోవలగరు.

**అది ముమ్మాటికి అగ్నియే. కాని మహిమలు గల దేవుణ్ణి ప్రేమించే ప్రతి ఒక్కరు అగ్ని నుండి రక్షించబడుదురు.**

కావున ఇటు వైపు చాలా శ్రద్ధ వహించవలసిన అవసరమున్నది. తమను తాము రక్షించుకొనడంతో పాటు ప్రపంచమును కూడ రక్షించుటకు చాలా ప్రయత్నించవలసి వున్నది. మనము అల్లాహ్ తఆలాను ఏ విధంగా పొందవలెనో అందుకు తమ పూర్తి ప్రతిభ, సామర్థ్యములను వినియోగించవలసి వున్నది.

**మన కర్తవ్యములు:**

1. మనమందరము దయాసాగరులైన హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించేవారము.
2. వారి సల్లల్లాహు అలైహి వసల్లం సున్నత్‌ను పాటిస్తు హుజూరె అన్వర్ ప్రపంచమును మూడవ ప్రపంచ యుద్ధము నుండి రక్షించుటకు చాలా దుఆలు చేస్తున్నారు.
3. ప్రతి ప్రాంతానికి చేరుకొని మూడవ ప్రపంచ యుద్ధము నుండి కాపాడుటకు ఉపదేశము చేస్తున్నారు. ఉదా॥ పీస్ సింపోజియం ద్వారా, పార్లమెంట్‌లో ప్రసంగము ద్వారా, నాయకులతో భేటీ అగుతు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా.
4. ప్రపంచమును మూడవ ప్రపంచ యుద్ధము నుండి రక్షించుటకు మనము కూడ మన వర్తమాన ఖలీఫా పద్ధతిని అవలంభిస్తు చాలా దుఆలు చేయవలెను.
5. మనము ఈ విషయములో గతము కంటే ఎక్కువ ప్రచారము చేయవలెను.
6. దీని గురించి హుజూరె అన్వర్ మనకిట్లు ఉపదేశము చేస్తున్నారు.
7. మూడవ ప్రపంచ యుద్ధము కంటే ముందు మనము చాలా ప్రచారము చేయవలెను.
8. ప్రజల వద్దకు చేరండి, వారికి జమాఅత్ పరిచయం చేయండి. శాంతి పేరున, Stopping Nuclear Holocaust పేరున లేదా (Existence pf God) దేవుడు వున్నాడనే నినాదంతో 'జమాఅత్ పరిచయం' అందించండి.
9. హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఒక వేళ మూడవ ప్రపంచ యుద్ధము జరిగినచో దాని తర్వాత చాలా కష్టపడవలసి వచ్చును. కాని అంతకంటే ముందే జమాఅత్ పరిచయం సరియైన రీతిలో చేస్తూ దేవుని నుండి దూరమైనందు వలన, న్యాయము. నిజాయితిని విస్మరించినందున ఈ మూడవ ప్రపంచ యుద్ధము సంభవిస్తుందని మనము హెచ్చరించవలెను.
10. ఇలాగే ఇంతకు ముందే మీరు మూడవ ప్రపంచ యుద్ధము గురించి హెచ్చరించిన వారితో మూడవ ప్రపంచ యుద్ధము జరిగిన తర్వాత మీరు మరల కలిసినప్పుడు ఈ జమాఅత్ సభ్యులే మమ్ములను ఇంతకు ముందు మూడవ ప్రపంచ యుద్ధము గురించి హెచ్చరించి యుండిరని వారు విషయమును అర్థము చేసుకొందురు.

ఏ పద్ధతిలో సందేశము అందించవలెను. దీని గురించి హుజూరె అన్వర్ ఇట్లనిరి.

"తమ జీవితములను నిష్టాపరతతో అలంకరించుకోండి. అనంతరం ఈ బోధను వర్తమాన ఖలీఫా మార్గదర్శకములో ప్రపంచమంతటా అందించండి."

"ఈ బోధను ప్రపంచమంతటా అందించడని!! మాత్రమే హుజూరె అన్వర్ ఆదేశించక "ఈ బోధను వర్తమాన ఖలీఫా మార్గదర్శకములో ప్రపంచమంతటా అందించండి." అని ఆదేశించారు.

**వర్తమాన ఖలీఫా సంపూర్ణ విధేయత:**

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఈ ఆదేశమును దృష్టియందుంచుకొని ప్రచారము చేసినప్పుడే ఒక అహ్మది, ఒక విశ్వాసి ప్రచారములో సఫలమగును. ఇన్‌షాఅల్లాహ్. అనగా వర్తమాన ఖలీఫా సంపూర్ణ విధేయత వహిస్తు ప్రచారము చేసినప్పుడు.

**మనము వర్తమాన ఖలీఫాకు సంపూర్ణ విధయేత వహిస్తున్నామా లేదా? అనే విషయమును పరిశీలించుకొనుటకు గల పద్ధతి ఏమిటి?**

దీని గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) మనకు చాలా ఆప్యాయతతో నచ్చజెప్పు ఇట్లనిరి. వర్తమాన ఖలీఫాకు సంపూర్ణ విధయేత భావమేమిటి. వారిట్లనిరి.
1. ఇమామ్, ఖలీఫా అవసరము ఎందుకుండుననగా విశ్వాసి ప్రతి అడుగు అతని అడుగుజాడలో వేయును.

విద్యా సంస్థలలోని ప్రొఫెసర్లు/లెక్చరర్లు/ఉపాధ్యాయులకు పుస్తక పఠన ఆసక్తి వుంటుంది.

అధికులు ఇంటర్నెట్, య్యూట్యూబ్‌ను వినియోగించు ఆసక్తి కలిగి వుంటారు. అల్లాహ్ తఆలా కృపానుసారము నేడు మన దగ్గర ప్రచారము కొరకు అన్నిటికంటే పెద్ద సాధనాలు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ), వారి గౌరవనీయ ఖలీఫాల పుస్తకములు గలవు.

రివ్యూ ఆఫ్ రిలీజియన్.

య్యూట్యూబ్‌లో మన ప్రసారాలు.

ఎమ్.టి.ఏ., ఇంటర్నెట్ ద్వారా.

కావున ఇటువంటి విద్యావంతులైన ప్రొఫెసర్లు/ఉపాధ్యాయులను సంప్రదించి వారికి మన పుస్తకములు, వెబ్‌సైట్, యూట్యూబ్ ప్రసారాల పరిచయం చేయవలసిన అవసరం చాలా వున్నది. గుర్తుంచుకోవలసిన మరో విషయమేమనగా నేటి పాఠశాలల, కళాశాలల, విశ్వవిద్యాలయాల విద్యార్థులే రేపు ఐ.పి.ఎస్, ఐ.ఏ.ఎస్,రాజకీయ నాయకులుగా ఎదుగుతారు. ఇంకా వైద్యులు, ఇంజనీర్లు, న్యాయమూర్తులు, న్యాయవాదులు, శాస్త్రవేత్తలుగా మారుతారు. (10వ పేజీలో)

# జుమా ప్రసంగము

గత జుమా ప్రసంగం కంటే ముందు ప్రసంగంలో హ్జ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ అన్హు ప్రస్తావన కొనసాగుచుండెను. అందులో సురాఖను గూర్చిన ప్రస్తావన గలదు. అతడు కూడ బహుమానం పొందాలనే ఆశతో ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను పట్టుకోవాలనే సంకల్పంతో బయలు దేరినాడు. కాని అల్లాహ్ తాలా ఇచ్ఛ అతనికి ఆటంకాలను కల్గించసాగింది.

ఈ ప్రస్థాన ప్రయాణంలో ఉమ్మే మఅబుద్ కు చెందిన ఒక ఘటన కూడ గలదు. ప్రస్థాన ప్రయాణంలో ఒక గుడారం ముందు నుండి వెళ్ళుచూ మార్గ మధ్యలో భోజనం కోసం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బృందం నిలిచి పోయింది. అది ఉమ్మే మఅబుద్ గుడారం. ఉమ్మే మఅబుద్ అసలు పేరు ఆతిక బిన్త్ ఖాలిద్. వీరు ఖుజఅ వంశానికి చెందిన బనూ కాఅబ్ తెగకు చెందిన వారు. వీరు హ్జ్రత్ హుబైష్ బిన్‌ఖాలిద్ గారి సోదరి. వీరికి అనుచరురాలుగా మరియు కథనాలు ఉల్లేఖించు భాగ్యము కూడ లభించినది.

మదీనా ముసల్మానులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా నుండి బయలు దేరినారు అనే వార్తను విన్నారు. కావున వారు ప్రతి రోజు ఉదయం వేళ హ్ర్రా అనే ప్రాంతం వరకు ఎదురువచ్చి హుజూర్ (స) కోసం ఎదురు చూసేవారు. మదీనా నగరం రెండు హ్ర్రాల మధ్యలో ఉన్నది. హ్ర్రా అనగా నల్లటి రాళ్ళ భూమి అని అర్థం. ఈ హ్ర్రా మదీనాకు తూర్పు దిశలో ఉన్నది. దీనినే హ్ర్రతు బనూ ఖురైజా అని కూడ అంటారు. మరొకటి హ్ర్రతుల్ వబురత్ ఇది మదీనాకు పశ్చిమ దిశలో మూడు మైళ్ళ దూరంలో ఉన్నది.

మస్జిద్ ఖుబా నిర్మాణంను గూర్చి ఈ విధముగా గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖుబాలో బస చేసిన సందర్భములో ఒక మస్జిద్‌కు పునాది వేశారు. దానినే మస్జిద్ ఖుబాగా పిలుస్తున్నారు. సహి బుఖారిలో చూసినచో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అమర్ బిన్ ఔఫ్ యొక్క వీధిలోనే 10 రోజుల కంటే ఎక్కువగా బస చేశారు.

సనఅ మదీనాకు చెందిన గ్రామాలలోని ఒక గ్రామం. ఇది మస్జిదే నబ్వీకి సుమారు 2 మైళ్ళ దూరంలో ఉంటుంది. హ్జ్రత్ ఖుబైబ్ రజి బనూ హారిస్ బిన్ ఖజ్‌రజ్ తెగకు చెందినవారు. మరొక కథనం మేరకు హ్జ్రత్ అబూబకర్ రజి హ్జ్రత్ ఖారిజ బిన్ జైద్ ఇంట్లో బస చేసినట్లు గలదు.

ప్రస్తుతం నేను కొంత మంది మృతుల విశిష్టతలను ప్రత్యేకతలను గూర్చి ప్రస్తావిస్తాను. వారిలో మొదటి ప్రస్తావన చౌద్రీ అస్గర్ అలీ కలార్ గారిది. వీరు దైవ మార్గంలో ఖైదీ చేయబడ్డారు. వీరు ముహమ్మద్ షరీఫ్ కలార, బహల్‌పూర్ గారి కుమారుడు. జనవరి 10వ తేదిన జైలులో అనారోగ్యమునకు గురి కాగా, అక్కడే ఆసుపత్రిలో చేర్పించారు. అయినా వారు మృతి చెందారు ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. ఈ విధముగా కూడ వీరు అమరులలో పరిగణింప బడుదురు. అల్లాహ్ తాలా మృతుని మన్నించుగాకా!, కరుణించుగాకా!, వారి సత్కార్యములను వారి సంతానం అనుసరించు భాగ్యాన్ని కల్పించు గాకా!.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హ్జ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 14 జనవరి 2022, (14 సులహ్ 1401 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

గత జుమా ప్రసంగం కంటే ముందు ప్రసంగంలో హ్జ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ అన్హు ప్రస్తావన కొనసాగుచుండెను. అందులో సురాఖను గూర్చిన ప్రస్తావన గలదు. అతడు కూడ బహుమానం పొందాలనే ఆశతో ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను పట్టుకోవాలనే సంకల్పంతో బయలు దేరినాడు. కాని అల్లాహ్ తాలా ఇచ్ఛ అతనికి ఆటంకాలను కల్గించసాగింది. అప్పుడు అతడు ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో " మీ అధికారం ప్రారంభమైనప్పుడు మీరు నాకు అభయాన్ని కల్పించండి" అని విన్నవించుకున్నాడు. ఆ తరువాత ఒక పత్రమును వ్రాయించుకున్నారు. ఈ అంశంను గూర్చి అనేక విభిన్న కథనాలు గలవు. ఒక కథనమును చూసినచో అతడు తిరిగి వస్తుండగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతనిని ఉద్దేశించి ఓ సురాఖా! కిస్రా కడియాలు నీకు తొడిగినప్పుడు నీ స్థితి ఎలా ఉండునో? అని అన్నారు. అందుకు సురాఖ ఆశ్చర్యముతో వెనుదిరిగి కిస్రా బిన్ హర్‌ముజ్ వా? అని అడిగాడు.

అందుకు హుజూర్ (స) అవును కిస్రా బిన్ హుర్ ముజ్ వే అని బదులిచ్చారు. మొత్తానికి హ్జ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్హు ఖిలాఫత్ కాలంలో కిస్రా కంకణాలు మరియు అతని కిరీటం, అతని బెల్టు తీసుకవచ్చినప్పుడు హ్జ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్హు సురాఖాను పిలిపించి " నీ చేతులను చాపుము, ఈ కడియాలను ధరించుము" అని ఆదేశించారు. ఆపై సకల సంకీర్తనలన్నియు అల్లాహ్‌కే చెందును, అతడే కిస్రా బిన్ హుర్ ముజ్ నుండి ఈ రెండింటిని తీసుకొని అనుగ్రహించాడని స్తుతించుము అని అన్నారు. (ముహమ్మద్ రసూలుల్లాహ్ వల్లజీనా మఅఉ అబ్దుల్ హమీద్ జోదతుస్సహార్, సంపుటి 3, పుట 65, హిజ్రత్ మక్తబతు మిసర్).

మరొక కథనములో ఈ విధముగా గలదు. ఈ ఘటన ప్రస్థాన సమయం నాటిది కాదు. ఇది రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హునైన్ మరియు తాయిఫ్‌లను జయించి తిరిగి వస్తున్న సమయంలో జిఇరాన అనే ప్రాంతంలో సురాఖా ఇస్లాంను స్వీకరించాడు. ఈ జిఇరాన మక్కా మరియు తాయిఫ్‌ల మార్గ మధ్యలో మక్కాకు సమీపంలో ఉన్నటువంటి ఒక బావి పేరు. ఆ సమయంలో హుజూర్ (స) సురాఖా తో ఇలా అన్నారు: కిస్రా కడియాలు నీకు తొడిగించినప్పుడు నీ పరిస్థితి ఎలా ఉంటుంది?. (బుఖారి బషరహల్ కరమాని, భాగం 14, పు 178, కితాబ్ బదఅ ఉల్ ఖల్క్, బాబ్ ఎలామాతున్నబువ్వత్ ఫిల్ ఇస్లామ్, దారుల్ అహ్యా అత్తారసుల్ అరబి బేహ్‌రూత్) (ఫ్రాంగ్ సీరత్, పుట 88, జవార్ అకాడమి కరాచి 2003)

ఈ అంశంను గూర్చి సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స)లో హ్జ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజిఈ విధముగా వ్రాసారు: "వారందరు కొంత దూరమే ప్రయాణం చేశారు. అంతలోనే ఒక వ్యక్తి గుర్రాన్ని పరిగెత్తుంచుకుంటూ రావడాన్ని హ్జ్రత్ అబూబకర్ రజి చూశారు. అప్పుడు హ్జ్రత్ అబూబకర్ రజి భయపడ్డారు. ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ (స)! ఎవరో మనలను వెంబడిస్తూ వస్తున్నారు. అందుకు హుజూర్ (స) నీవు ఆందోళన చెందకుము, అల్లాహ్ మనకు తోడుగా ఉన్నాడు అని బదులిచ్చారు. ఇలా వెంబడించేవ్యక్తి సురాఖా బిన్ మాలిక్‌యే. తరువాత కాలంలో అతడే స్వయముగా తాను వెంబడించిన సమయంలో జరిగిన సంఘటనను గూర్చి ఈ విధముగా తెలిపారు: ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా నుండి వెళ్ళిపోగానే ఖురైష్‌ల నాయకులు ఎవరైన ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ను లేదా అబూబకర్ రజిను ప్రాణాలతో గాని, లేదా వారి శవాన్ని గాన్ని తీసుకొని వచ్చినచో పెద్ద మొత్తంలో బహుమానంను అందించబడును అని ఒక ప్రకటన చేశారు. ఆ ప్రకటనను వారు తమ రాయబారుల ద్వారా మా ప్రాంతాలలో కూడ చాటింపు వేయించారు. " సురాఖా ఇలా తెలిపాడు " ఆ తరువాత ఒక రోజు నేను నా జాతి ప్రజలైన బనూ ముద్‌లిజ్ వారి సమావేశంలో కూర్చొని ఉన్నాను. అంతలోనే ఖురైష్‌కు చెందిన ఒక వ్యక్తి మా వద్దకు వచ్చి నాతో సముద్రపు అంచున నేను కొందరిని చూశాను. బహుశా వారే ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) మరియు వారి అనుచరులై ఉండవచ్చును అని అన్నాడు. అందుకు నేను తప్పకుండా వారే అయి ఉండవచ్చునని భావించాను అని సురాఖా తెలిపాడు. "

మరల హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఆ అంశంను అనగా సురాఖా వెంబడించునప్పుడు పాచికలు వేయగా భిన్నముగా రావడం, ఆ తరువాత గుర్రం ఇసుకలో కూరుకపోవడం వంటి వాటిని గూర్చి వివరంగా ప్రస్తావించడం జరిగింది. మొత్తానికి సురాఖా ఇలా తెలిపాడు: " ...... నాకు జరిగిన ఈ ఆటుపోట్ల వలన ఆ వ్యక్తి జన్మ నక్షత్రం ఉచ్ఛస్థితిలో ఉన్నది. కావున తప్పకుండా ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం విజయాన్ని సాధిస్తారు అని నేను అర్థం చేసుకున్నాను. కావున నేను ఒప్పంద రూపంలో వారితో ఇలా అన్నాను. మీ జాతి వారు మిమ్ములను పట్టుకొని వచ్చినచో ఇంత పెద్ద మొత్తంలో బహుమానంను ఇస్తామని ప్రకటన చేశారు. కావున ప్రజలు మీ విషయంలో ఈ విధముగా ఆలోచిస్తున్నారు. ఈ క్రమంలోనే నేను ఆ సంకల్పంతోనే మిమ్ములను వెంబడించాను. కాని నేను తిరిగి వెళ్ళిపోతున్నాను. " ఆ తరువాత అక్కడ జరిగిన అంశాలను వివరముగా వ్రాసినారు. మరల సురాఖా కడియాలు ధరించు భవిష్యవాణిని గూర్చి తెల్పుచూ హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఈ విధముగా వ్రాసారు: " సురాఖా తిరిగి వస్తుండగా హుజూర్ (స) అతనితో ఇలా అన్నారు. సురాఖా ! నీ చేతికి కిస్రా కడియాలు ఉన్నప్పుడు నీవు ఎలా ఉంటావు? . సురాఖా ఆశ్చర్యంతో ఇలా అడిగాడు. కిస్రా బిన్ హుర్ ముజ్ ఈరాన్ చక్రవర్తినా?. అందుకు హుజూర్ (స) అవును అని అన్నారు. సురాఖా కన్నులు తెరిచినవి తెరిచినట్లుగానే ఉండిపోయాయి. అరబ్ ఎడారికి చెందిన ఒక పల్లెటూరి వ్యక్తి ఎక్కడా? ఈరాన్ చక్రవర్తి అయినా కిస్రా కడియాలు ఎక్కడా?. కాని కాలం యొక్క మహత్యంను కూడ చూడండి. హ్రజత్ ఉమర్ రజి గారి ఖిలాఫత్ కాలంలో ఈరాన్ జయించబడినప్పుడు కిస్రాకు చెందిన సిరి సంపదలన్నియు ముసల్మానుల ఆధీనంలోకి వచ్చాయి. ఆ క్రమంలోనే కిస్రా కడియాలు కూడ యుద్ధ సంపదలోని భాగంగా మదీనాకు చేరుకున్నాయి. హ్రజత్ ఉమర్ రజి మక్కా విజయం తరువాత ఇస్లాంను స్వీకరించిన సురాఖాను పిలిపించారు. ఆపై తన కన్నుల ముందే అత్యంత ఖరీదైన వజ్రవైడుర్యాలు పొందుపర్చిన కిస్రా కడియాలను సురాఖా చేతులకు తొడిగింపజేశారు. "

(సీరత్ ఖాతమున్నబియ్యీన్(స)పుట 240-242)

హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు ఈ అంశంను గూర్చి ప్రస్తావించుతూనే ఈ విధముగా తెలిపారు: " వారు " అనగా మక్కా వారు " ఎవరైన ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను లేదా అబూబకర్‌ను (రజి) ప్రాణాలతో పట్టుకవచ్చిన లేదా వారి శవాలను తీసుకవచ్చిన వారికి 100 ఒంటెలను బహుమానంగా ఇవ్వబడును అని ప్రకటన చేశారు. ఈ ప్రకటనను మక్కాకు చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ప్రాంతాల తెగలలో కూడ చాటింపు వేయించారు. ఆ క్రమంలోనే " ఆ సమయంలో " ఒక గ్రామీణ తెగ నాయకుడైన సురాఖా బిన్ మాలిక్ ఆ బహుమానపు ఆశతో హుజూర్ (స)ను వెంబడించుటకు బయలు దేరినాడు. అన్వేషిస్తూ అన్వేషిస్తూ మదీనాకు వెళ్ళు మార్గంలో వారిని చూశాడు. అతడు రెండు ఒంటెలను, వాటిపై ప్రయాణిస్తున్న వారిని చూసి వారు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి అనుచరులు అని అర్థం చేసుకొని తన గుర్రాన్ని వేగంగా వారి వెనకాల పరుగెత్తించాడు. "

మరల వారు సురాఖా గుర్రం క్రిందపడిపోవడం, పాచికలు వేసినప్పుడు ఫలితం భిన్నముగా రావడం ను ప్రస్తావించిన తరువాత ఇలా తెలిపారు: సురాఖా ఇలా తెలిపాడు: "....... రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో గౌరవంగా తమ ఒంటెపై కూర్చొని ప్రయాణిస్తున్నారు. వారు వెనుకకు తిరిగి నన్ను ఎప్పుడు చూడలేదు. కాని అబూబకర్ రజి (రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంకు ఎలాంటి ఆపద చేకూడదని తలస్తూ) పదే పదే వెనుదిరిగి చూసేవారు. "

ఆ వెంబడించు ఘటనను తెల్పిన తరువాత హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: ".... సురాఖా వెనుదిరిగి బయలు దేరుచుండగా అల్లాహ్ తాలా సురాఖా యొక్క భవిష్యత్తును గూర్చి హుజూర్ (స) కు దివ్యదృష్టి ద్వారా చూపించాడు. వాటిని ఆధారం చేసుకొని హుజూర్ (స) ఇలా అన్నారు. సురాఖా! నీ చేతికి కిస్రా కడియాలు ధరింపజేసినప్పుడు నీవు ఎలా ఉంటావో? . అందుకు సురాఖా ఆశ్చర్యపోతూ కిస్రా బిన్ హుర్‌ముజ్ ఈరాన్ చక్రవర్తి కడియాలా? అని అడిగాడు. హుజూర్ (స) అవును అని బదులిచ్చారు. హుజూర్ (స) గారి ఈ భవిష్యవాణి 16, 17 సంవత్సరాల తరువాత ఒక్కొక్క అక్షరం పొల్లుపోకుండా పూర్తి గావించబడింది. సురాఖా ముసల్మానుడై మదీనాకు వచ్చాడు. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తరువాత హ్రజత్ అబూబకర్ రజి ఆ తరువాత హ్రజత్ ఉమర్ రజి ఖలీఫాలుగా కొనసాగారు. ఇస్లాం వైభవాన్ని చూసి తట్టుకోలేక ఈరానీయులు ముసల్మానులపై దాడులు చేయడం ప్రారంభించారు. చివరికి వారు ఇస్లాంను అణగద్రొక్కకుండా స్వయముగా వారే అణగద్రొక్కబడ్డారు. కిస్రా రాజమందిరం ముసల్మానుల సైన్యం మరియు వారి గుర్రాల అడుగులకు కుప్పకూలిపోయింది. ఈరాన్ సంపదంతయు ముసల్మానుల చేతికి చిక్కినది. ఈరానీ సామ్రాజ్యపు యుద్ధ సంపదలో ఈరాన్ చక్రవర్తి సింహాసనంపై కూర్చున్నప్పుడు ధరించే కడియాలు కూడ వచ్చాయి. సురాఖా ఇస్లాంను స్వీకరించిన తరువాత రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్థానం చేయుచున్నప్పుడు జరిగిన ఘటనను ఎంతో గర్వముగా ముసల్మానులకు వినిపించేవాడు. పైగా కిస్రా కడియాలు నీ చేతికి ధరింపజేసినప్పుడు నీవు ఎలా ఉంటావో? అని రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన భవిష్యవాణి గూర్చి కూడ ముసల్మానులకు తెలిసిపోయింది. ఈ క్రమంలోనే హ్రజత్ ఉమర్ రజి ముందు ఆ యుద్ధ సంపదను ఉంచినప్పుడు వారు అందులో కిస్రా కడియాలను చూశారు. అప్పుడు వారికి గత కాలపు గుర్తులన్ని కన్నుల ముందు కదలాడసాగాయి. చాలా బలహీన, నిస్సహాయ స్థితిలో దేవుని ప్రవక్త తమ జన్మ స్థలంను వీడి మదీనాకు వచ్చారు. మరోవైపు సురాఖా మరియు ఇతరులు ప్రాణాలతో లేదా శవాలనైన పట్టుకొని మక్కా వారికి అప్పగించి 100 ఒంటెల బహుమానంను పొందాలనే సంకల్పంతో తమ గుర్రాలను పరుగెత్తించడం, ఆ సమయంలో హుజూర్ (స) సురాఖాతో " సురాఖా నీ చేతికి కిస్రా కడియాలను తొడిగినప్పుడు నీవు ఎలా ఉంటావో? అని తెలుపడం ఇది ఎంత పెద్ద భవిష్యవాణియో , ఎంత స్పష్టమైన దైవ దృష్టి దృశ్యమో అన్ని కదలాడాయి. హ్రజత్ ఉమర్ రజికు కిస్రా కడియాలు కనిపించగానే హ్రజత్ ఉమర్ రజికు దేవుని మహత్యం కన్నుల ముందు కనిపించింది. వెంటనే వారు రజి సురాఖాను పిలిపించండి అని ఆదేశించారు. సురాఖా పిలిపించబడ్డాడు. హ్రజత్ ఉమర్ రజి అతనికి కిస్రా కడియాలను నీ చేతులకు వేసుకొనుము అని ఆదేశించారు. అందుకు సురాఖా ఓ అల్లాహ్ ప్రవక్త యొక్క ఖలీఫా ! ముసల్మాను పురుషులు బంగారంను ధరించకూడదని అల్లాహ్ ఆజ్ఞాపించాడు కదా? అని అన్నాడు. అందుకు హ్రజత్ ఉమర్ రజి అవును ఆజ్ఞాపించాడు కాని, ఇలాంటి సందర్భాలలో కాదు అని సమాధానం ఇచ్చారు. అల్లాహ్ తాలా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు నీ చేతికి బంగారు కడియాలు ఉన్నట్లుగా చూపించాడు. కావున నీవు నీ కడియాలను ధరించుము లేనిచో నేను నిన్ను శిక్షిస్తాను అని అన్నారు. సురాఖా కేవలం ధర్మశాస్త్ర అంశం వలన అభ్యంతరం వ్యక్తపరిచాడు గాని వాస్తవానికి అతడు కూడ ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ఎంతో వైభవముగా పూర్తి గావడంను చూడాలనే తపనతోనే ఉన్నాడు. మొత్తానికి సురాఖా ఆ కడియాలను తన చేతికి వేసుకున్నాడు. అలా ఆ గొప్ప వైభవోపేతమైన భవిష్యవాణి పూర్తి గావడాన్ని ముసల్మానులు తమ కన్నులారా వీక్షించారు. " (దిబాచ తఫ్సీరుల్ ఖుర్‌ఆన్, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 20, పుట 224-226)

మరొక కథనము ఈ విధముగా గలదు. తిరిగి వస్తుండగా హుజూర్ (స)ను అన్వేషించుటకు బయలు దేరిన ఒక ఖురైష్‌ల బృందం ఎదురుపడి సురాఖాను హుజూర్ (స)ను గూర్చి అడిగిగారు. కాని సురాఖా వారికి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి ఏమి చెప్పలేదు. కాని సురాఖా మాట్లాడిన సంభాషణల వలన అన్వేషించు ఆ బృంద సభ్యులు కూడ వెనుదిరిగి పోయారు. (సుబూలుల్ హుదా వ ర్రిషాద్, సంపుటి 3, పుట 249, జమాఅ అబువాబ్ హిజరతు ఇలల్ మదీనతు.. దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1993).

ఈ ప్రస్థాన ప్రయాణంలో ఉమ్మే మఅబుద్ కు చెందిన ఒక ఘటన కూడ గలదు. ప్రస్థాన ప్రయాణంలో ఒక గుడారం ముందు నుండి వెళ్ళుచూ మార్గ మధ్యలో భోజనం కోసం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బృందం నిలిచి పోయింది. అది ఉమ్మే మఅబుద్ గుడారం. ఉమ్మే మఅబుద్ అసలు పేరు ఆతిక బిన్త్ ఖాలిద్. వీరు ఖుజఅ వంశానికి చెందిన బనూ కాఅబ్ తెగకు చెందిన వారు. వీరు హ్రజత్ హుబైష్ బిన్‌ఖాలిద్ గారి సోదరి. వీరికి అనుచరురాలుగా మరియు కథనాలు ఉల్లేఖించు భాగ్యము కూడ లభించినది. ఉమ్మే మఅబుద్ భర్త పేరు అబూ మఅబుద్. వారు కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆధారం చేసుకొని ఉల్లేఖించినట్లుగా చెప్పుకుంటారు. వారు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవిత కాలంలోనే మృతి చెందారు. అబూ మఅబుద్ యొక్క అసలు పేరు తెలియరాలేదు. ఉమ్మే మఅబుద్ యొక్క గుడారం ఖుదైద్ ప్రాంతంలో గలదు. ఖుదైద్ కూడ మక్కా కు సమీపంలో ఉన్నటు వంటి ఒక గ్రామం పేరు. ఈ గ్రామం రాబిఉ నుండి కొన్ని మైళ్ళ దూరంలో దక్షిణ దిశలో ఉంటుంది. ఇక్కడే చాలా ప్రముఖమైన మనాతు విగ్రహం ప్రతిష్టంచబడింది. మదీనా వాసులు ఈ విగ్రహాన్ని పూజించేవారు. (అర్రౌజుల్ అనఫ్, సంపుటి 2, పుట 325, నసబ్ ఉమ్మే

మఅబుద్ వ జౌజఅ (ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్) ( ఫ్రాంగ్ సీరత్ పుట 232)

ఉమ్మే మఅబద్ ఒక ధైర్యవంతురాలు మరియు బలమైన మహిళ. ఆమే తన గుడారపు ప్రాంగణంలో కూర్చొని ఉండేది. అక్కడి నుండి వెళ్ళువారికి అన్నపానియాల ఏర్పాట్లు చేసేది. హుజూర్ (స) మరియు హుజూర్ (స) మిత్రులు తమ ప్రయాణం భుజించుటకై కొనుగోలు చేయుటకు మాంసంను గూర్చి అడిగారు. కాని ఆమే వద్ద ఆ సమయంలో ఏమియు లేకుండెను. ఆ సమయంలో ఉమ్మే మఅబుద్ తెగవారు కరువు కాటకాల వలన ఇతరుల సహాయానికి ఎదురు చూడసాగారు. కావున ఉమ్మే మఅబుద్ ఇలా సమాధానం ఇచ్చింది. ఒకవేళ అవి నా వద్ద ఉన్నచో నేను మీతో అవి లేవని ఎందుకు చెబుతాను?. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఆ గుడారపు ఒక మూలకు ఒక మేక పిల్ల కనిపించినది. హుజూర్ (స) ఇలా అడిగారు ఓ ఉమ్మే మఅబద్ ! ఈ మేక పిల్ల ఎవరిది? అందుకు ఆమే ఈ మేక పిల్ల అనారోగ్యముగా ఉండడం వలన మేకల మందతో మేత మేయడానికి వెళ్ళలేక పోయింది అని సమాధానం ఇచ్చింది. అనగా ఈ మేక నడవలేక పోవుచున్నది. అందుకే బయటికి వెళ్ళి మేయడం లేదు అని అన్నది. అప్పుడు హుజూర్ (స) అది పాలు ఇస్తుందా? అని అడిగారు. అందుకు ఆమే బలహీనంగా ఉన్నందునే ఇవ్వలేక పోతుందని మరల తెల్పినది. అనగా అది పాలు ఇవ్వడం సాధ్యపడదు. నేను దాని పాలను పితుక్కొవడానికి నీవు నాకు అనుమతిని ఇచ్చెదవా? అని మరల హుజూర్ (స) అడిగారు. అందుకు ఆమే ఒకవేళ నీకు ఆ మేకలో పాలు కనపడుచున్నచో మీరు పాలను పితుక్కొండి. నాకు ఎలాంటి అభ్యంతరం లేదు అని సమధానం ఇచ్చింది. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ మేకను తెప్పించి, దాని పొదుగుపై చేతిని పెట్టారు. ఆపై వైభవోపేతుడైన అల్లాహ్‌ను గుర్తు చేసుకున్నారు. ఆ తరువాత ఉమ్మే మఅబద్ కోసం ఆ మేకలో శుభములను కల్పించమని దుఆ చేశారు. మేక హుజూర్ (స) ముందు నిలబడింది. వారు చాలా పాలను పితికారు. ఆపై పాలను వడబోసారు. ఆ తరువాత హుజూర్ (స) మరొక పాత్రను తీసుకరమ్మని అన్నారు. ఆ బృందానికి సరిపడునన్ని పాలు పితికారు. ఆ గిన్నే నిండ పాలు పితకడం వలన గిన్నే పైభాగానికి పాల నురుగు అంటుకున్నది. ఆ తరువాత ఉమ్మే మఅబద్‌కు త్రాగించారు. ఆమే కడుపు నిండా త్రాగింది. ఆ తరువాత హుజూర్ (స) తమ మిత్రులకు త్రాగించారు. వారు కూడ కడుపు నిండా త్రాగారు. అందరు త్రాగిన తరువాత హుజూర్ (స) స్వయముగా మిగిలిన పాలను త్రాగారు. ఆపై ఇలా అన్నారు. తమ జాతికి త్రాగించు వారు చివరిలోనే త్రాగుతారు. ఆ తరువాత కొంత సమయం గడిచిన తరువాత మరల హుజూర్ (స) ఆ గిన్నే నిండా పాలను పితికారు. రెండవసారి కూడ ఆ గిన్నే నిండిపోయింది. ఆ పాలతో నిండిన గిన్నే ఉమ్మే మఅబద్‌కు అప్పగించారు. ఆ తరువాత హుజూర్ (స) ఆ మేకను కొనుగోలు చేశారు. ఆపై తమ ప్రాయాణంను ప్రారంభించారు. (సుబులుల్ హుదా వ ద్రిషాద్, సంపుటి 3, పుట 244-245, ఫి హిజ్రతు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ..... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1993).

మరల ఇలా వ్రాసారు: ఒకవైపు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హుజూర్ (స) ప్రాణ స్నేహితులు హజ్రత్ అబూబకర్ రజి లు దేవుని సహాయ సహకారాలతో సురక్షితమైన దేవదూతల భద్రతలో నిర్భయముగా ప్రయాణం చేస్తున్నారు. మరోవైపు మక్కా వాసులు మాత్రం ఇంకా తమ ఓటమని అంగీకరించ లేదు.

అయినా కూడ వారు నిరంతరం హుజూర్ (స)ను పట్టుకోవాలనే ప్రయత్నించే వారు. ఈ క్రమంలోనే ఖురైష్‌కు చెందిన ఒక బృందం హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను అన్వేషిస్తూ అన్వేషిస్తూ ఉమ్మే మఅబద్ గుడారం వరకు కూడ చేరుకున్నారు. వారు తమ గుర్రాల నుండి క్రిందికి దిగడంతోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఉమ్మే మఅబద్ పరిస్థితిని అర్థం చేసుకున్నది. నేను ఎన్నడు వినని ఒక క్రొత్త విషయాన్ని మీరు నన్ను అడుగుచున్నారు. పైగా మీరు ఏ ఉద్దేశంతో వచ్చారో నాకు అర్థం కావడం లేదు అని అన్నది. కాని వారు కఠినముగా ప్రవర్తించడానికి ప్రయత్నించగానే ఆ ధైర్యశాలీ మహిళ వారితో చూడండి! ఒకవేళ మీరు ఇక్కడి నుండి వెంటనే వెళ్ళిపోనిచో నేను మా తెగవారిని పిలుస్తాను అని అన్నది. వారు కూడ ఆ మహిళను గూర్చి తెలిసినందున అక్కడి నుండి తిరిగి వెళ్ళిపోవడంలోనే క్షేమం ఉన్నదని భావించి వారు వెళ్ళిపోయారు.

(ముహమ్మద్ రసూలుల్లాహ్ వల్లజీనా మఅఉ.... అబ్దుల్ హమీద్ జోదతు స్సహార్, సంపుటి 3, పుట67, మక్తబతుల్ మిసర్).

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మార్గ మధ్యలో ఉండగానే వారికి హజ్రత్ జుబైర్ రజి ఎదురుపడ్డారు. వారు ముసల్మానుల బృందంతో సిరియాకు వ్యాపారం కోసం సిరియా వెళ్ళి తిరిగి వస్తున్నారు. హజ్రత్ జుబైర్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అబూబకర్ రజిలకు తెల్లటి వస్త్రాలను బహుకరించారు. (సహి బుఖారి, కితాబుల్ మనాకిబ్, బాబ్ హిజ్రతున్నబి సల్లల్లాహు అలైహి వసల్లం వ అస్‌హాబిహి ఇలల్ మదీనతు, హదీస్ 3906)

ఇలా కలుసుకొను సందర్భమును గూర్చి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఈ విధముగా వ్రాసారు: " మార్గ మధ్యలో హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ రజి కలిసారు. వారు వ్యాపారం కోసం ఒక ముసల్మాను బృందంతో సిరియాకు వెళ్ళి మక్కాకు తిరిగి వస్తున్నారు. జుబైర్ ఒక తెల్లటి వస్త్రాల జతను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు మరియు మరొక జతను హజ్రత్ అబూబకర్ రజికు బహుకరించారు. ఆపై తాను కూడ మక్కాకు వెళ్ళి అతి త్వరలోనే మదీనాకు వస్తాను అని అన్నారు.

(సీరత్ ఖాతమున్నబియ్యీన్, (స) పుట 242)

మరల బుఖారికి చెందిన మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ అబూబకర్ రజి అధికముగా వ్యాపారం కోసం ఈ మార్గంలోనే ప్రయాణించే వారు కావున ఆ ప్రాంతీయులకు వారు తెలుసు. అందుకే వారిని ఈ ప్రయాణంలో చూసిన వారు అక్కడక్కడ మీతో ఉన్నవీరు ఎవరు? అని అడిగేవారు. అందుకు వారు రజి మాత్రం నాకు దారి చూపువారు అని సమాధానం ఇచ్చేవారు. హొజ రజులు యహదీని స్సబీల ఈ వ్యక్తి నాకు సరైన మార్గంను చూపును. అందుకు ప్రజలు బహుశా వారు గైడ్ కావచ్చునని భావించేవారు, కాని హజ్రత్ అబూబకర్ రజి దృష్టిలో మాత్రం మార్గదర్శకులని భావించేవారు.

(సహి బుఖారి, కితాబుల్ మనాకిబుల్ అన్సార్, బాబ్ హిజ్రత్ న్నబి సల్లల్లాహు అలైహి వసల్లం వ అస్‌హాబిహి ఇలల్ మదీనతి, హదీస్ సంఖ్య 3911)

ఈ విషయంను గూర్చి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఈ విధముగా వ్రాసారు: "హజ్రత్ అబూబకర్ రజి వ్యాపారం కోసం ఈ మార్గంలోనే అధికముగా ప్రయాణించేవారు. అందుకే అధికులు వారిని గుర్తించసాగారు. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను మాత్రం గుర్తించలేక పోయారు. కావున వారు హజ్రత్ అబూబకర్ రజితో మీ ముందు వెళ్ళుచున్న వీరు ఎవరు? అని అడిగేవారు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి హొజ యహదీని స్సబీల్ వీరు మా మార్గదర్శకులు అని సమాధానం ఇచ్చేవారు. అప్పుడు ప్రజలు వారిని ఒక గైడ్‌గా అబూబకర్ రజికు దారి చూపించేవారని భావించేవారు. కాని హజ్రత్ అబూబకర్ రజి ఉద్దేశం మాత్రం మరోలా ఉండేది.

(సీరత్ ఖాతమున్నబియ్యీన్, (స) పుట 242)

గమ్యంను చేరుకునే అంశంను గూర్చి ఈ విధముగా వ్రాసారు: 8 రోజుల ప్రయాణం తరువాత దేవుని సహాయ సహకారాలతో సోమవారం రోజున హుజూర్ (స) మదీనా మార్గం ద్వారా ఖుబా ప్రాంతానికి చేరుకున్నారు. హుజూర్ (స) సోమవారం జన్మించినట్లు హదీస్‌లో గలదు. సోమవారం మక్కా నుండి బయలు దేరినారు. మరల సోమవారమే మదీనాకు చేరుకున్నారు. మరల సోమవారమే హుజూర్ (స) మృతి చెందారు. (సుబులుల్ హుదా వద్రిషాద్ సంపుటి 3, పుట 253, జమాఆ అబువాబుల్ హిజ్రత్ ఇలల్ మదీనతు. దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1993)( సేకరణ సీరత్ ఖాతమున్నబియ్యీన్ పుట 243).

ఖుబా అనేది ఒక బావి పేరు. ఆ బావి వలనే ఆ గ్రామానికి పేరు పడింది. ఆ ప్రాంతంలో అన్సార్‌లకు చెందిన బనూ అమర్ బిన్ ఔఫ్ తెగకు చెందిన ప్రజలు జీవనంను కొనసాగిస్తున్నారు. ఈ గ్రామం మదీనా నుండి రెండు కిలోమీటర్ల దూరంలో గలదు. (ముఅజముల్ బల్దాన్, షహాబుద్దీన్ యాకూతుల్ హమ్వీ సంపుటి 4, పుట 377, ఖుబా అను పదం. ప్రచురణ మక్తబతుల్ అసరియ్యతు బెహ్‌రూత్ 2014)

మరికొందరు మాత్రం ఖుబా మదీనా నుండి 3 మైళ్ళ దూరంలో ఉన్నది అని, ఆ ప్రాంతాన్ని ఆలియా అంటారని పేర్కొన్నారు.

(ఫ్రాంగ్ సీరత్ పుట 230).

మదీనా ముసల్మానులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా నుండి బయలు దేరినారు అనే వార్తను విన్నారు. కావున వారు ప్రతి రోజు ఉదయం వేళ హర్రా అనే ప్రాంతం వరకు ఎదురువచ్చి హుజూర్ (స) కోసం ఎదురు చూసేవారు. మదీనా నగరం రెండు హర్రాల మధ్యలో ఉన్నది. హర్రా అనగా నల్లటి రాళ్ళ భూమి అని అర్థం. ఈ హర్రా మదీనాకు తూర్పు దిశలో ఉన్నది. దీనినే హర్రతు బనూ ఖురైజా అని కూడ అంటారు. మరొకటి హర్రతుల్ వబురత్ ఇది మదీనాకు పశ్చిమ దిశలో మూడు మైళ్ళ దూరంలో ఉన్నది. మధ్యాహ్నం వరకు అక్కడే ఎదురు చూసి ఆ తరువాత ఇళ్ళలోకి తిరిగి వెళ్ళిపోయేవారు. ఉదయం వేళ వెళ్ళేవారు,

మధ్యాహ్నం వరకు ఎదరు చూసేవారు. మధ్యాహ్నం తిరిగి ఇళ్ళలోకి చేరుకునేవారు. ఒకరోజు మదీనా వారు చాలా సమయం వరకు ఎదురుచూసి తిరిగి వెళ్ళిపోయారు. వారు వారి ఇళ్ళలోకి చేరుకుంటున్న సమయంలోనే ఒక యూదుడు తన కోట బురుజుపైకి ఏదో పని మీద వెళ్ళగా అతనికి దూరం నుండి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు మిత్రుల బృంధం తెల్లటి వస్త్రాలను ధరించి వస్తున్నట్లుగా కనిపించింది. నెమ్మది నెమ్మదిగా స్పష్టముగా కనిపించసాగారు. ఆ యూదుడు వారిని చూడగానే ఉత్సాహంను అదుపు చేసుకోలేక గట్టిగా ఓ అరబ్ ప్రజలారా! మీరు ఎదరుచూస్తున్న మీ నాయకుడు వస్తున్నాడు అని అరిచాడు. ముసల్మానులు తమ ఆయుధాలను తీసుకొని హర్రాకు చేరుకోని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను చేరుకున్నారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో కలిసి కుడివైపు తిరుగుచూ బనూ అమర్ బిన్ ఔఫ్ తెగల వారి వీధిలోకి చేరుకున్నారు. అది సోమవారం. రబీఉల్ అవ్వల్ మాసం. హజ్రత్ అబూబకర్ రజి ప్రజల మధ్యలో నిలబడ్డారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మౌనంగా కూర్చున్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను చూడని అన్సార్లు ముందుకు వచ్చి హజ్రత్ అబూబకర్ రజికు సలాంలు తెలుపసాగారు. ఆ తరుణంలో మధ్యాహ్నపు ఎండ హుజూర్ (స)పై పడసాగింది. హజ్రత్ అబూబకర్ రజి వెంటనే ముందుకు వచ్చి తమ దుప్పటితో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు నీడను పట్టారు. అప్పుడు ప్రజలు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను గుర్తించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూ అమర్ బిన్ ఔఫ్ వీధిలో సుమారు 10 రోజులు బుఖారి ప్రకారం 14 రోజులు బస చేశారు. ఆ మధ్య కాలంలోనే మస్జిద్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ధార్మికతను ఆధారం చేసుకొని శంకుస్థాపన చేశారు. అందులో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ చదువారు. (సహి బుఖారిచ కితాబుల్ మనాకిబుల్ అన్సార్, బాబ్ హిజ్రత్ న్నబియు సల్లల్లాహు అలైహి వసల్లం వ అస్హాబిహి ఇలల్మదీనతు హదీస్ సంఖ్య 3906)( సహి బుఖారి కితాబుల్ స్వలాత్ హదీస్ 428)(ఫ్రాంగ్ సీరత్ పుట 101-102)

బుఖారికి చెందిన కథనము ప్రకారం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖుబాలో 10 కంటే ఎక్కువ రోజులు బస చేశారు.

మరొక కథనం మేరకు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం బనూ అమర్ బిన్ ఔఫ్ లో అనగా ఖుబాలో సోమవారం, మంగళవారం, బుదవారం, గురువారం నాలుగు రోజులు బస చేశారని, శుక్రవారం మదీనాకు బయలు దేరినారని గలదు. మరొక కథనములో హుజూర్ (స) 22 రోజులు ఖుబాలో బస చేసినట్లు గలదు. (సీరతుల్ హల్బియతు, సంపుటి 2, పుట 75, బాబ్ అర్జ్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం..... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002)

రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఖుబాకు చేరుకొనే అంశంను గూర్చి తెల్పుచూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా వ్రాసారు: " సురాఖాను పంపించిన తరువాత కొన్ని రోజులు ప్రయాణం చేసి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు చేరుకున్నారు. మదీనా ప్రజలు ఎంతో ఆత్రుతతో హుజూర్ (స) రాక కోసం ఎదరు చూస్తున్నారు. మక్కా వారి కోసం ఉదయించిన సూర్యుడు మదీనా ప్రజలపై ఉదయించ సాగడంతో వారి అదృష్టానికి అంతకు మించి మరేమి కావాలి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా నుండి బయలు దేరినారు అనే వార్త వారికి తెలియగానే " అనగా మదీనా వారికి "ఆ రోజు నుండే వారు హుజూర్ (స) కోసం ఎదరు చూడసాగారు. వారి బృందాలు ప్రతి రోజు హుజూర్ (స) కోసం మదీనా నుండి చాలా మైళ్ళ దూరం వరకు వెళ్ళి వచ్చేవి. సాయంత్రం వేళ నిరాశతో ఇంటికి చేరుకునేవి. మొత్తానికి హుజూర్ (స) మదీనాకు చేరుకుంటున్న తరుణంలో ముందుగా మదీనాకు ముందు ఉన్నటు వంటి ఖుబా గ్రామంలోనే కొన్ని రోజులు బస చేయాలని నిశ్చయించుకున్నారు. హుజూర్ (స)బృందం ఒంటెలపై వస్తున్న దృశ్యాన్ని ఒక యూదుడు చూసి, ఆ బృందం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బృందమే అని నిర్ధారణకు వచ్చాడు. ఆ తరువాత ఒక మట్టి దిబ్బపై ఎక్కి గట్టిగా పిలిచాడు. ఓ ఖైలా సంతానమా! (ఖైలా మదీనా లోతట్టు ప్రాంతంలోని ఒక లోతట్టు ప్రాంతం)" అక్కడి ప్రజలు అరబ్లను ఖైలా వారసులారా! అని కూడ పిలిచేవారు. " మీరు ఎవరి కోసం ఎదరు చూస్తున్నారో వారు వస్తున్నారు. ఈ మాటలు వినబడగానే మదీనాకు చెందిన ప్రతి వ్యక్తి ఖుబా వైపు పరుగెత్తుకుంటూ వచ్చాడు. దైవ ప్రవక్త తమ మధ్యలో బస చేయుటకు వచ్చారని ఖుబా ప్రజలు ఆనందంతో పరవశించి పోసాగారు. ఆ సందర్భములో ఒక ఘటన చోటు చేసుకున్నది. దాని ద్వారా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంత సాధారణముగా ఉండేవారో అర్థమవుతుంది. మదీనాకు చెందిన అధిక ప్రజలు హుజూర్(స) ఎన్నడు చూడలేదు. హుజూర్ (స) ఖుబా గ్రామ ముఖ భాగంలో ఒక చెట్టు క్రింద కూర్చున్నారు. ప్రజలు మదీనా నుండి పరుగులు తీస్తు వచ్చారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చాలా సాధారణంగా ఉండడం వలన హుజూర్ (స)ను చూడని వారిలో అనేకులు వయస్సులో చిన్నవారైన, గడ్డం తెల్లగా ఉండడం వలన, మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కంటే అబూబకర్ రజి దుస్తువులు బాగుగా ఉన్నందున అబూబకర్ రజియే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అని భావించి ఎంతో వినమ్రతతో వారి వైపు ముఖము త్రిప్పి కూర్చునేవారు. హజ్రత్ అబూబకర్ రజి ఆ దృశ్యాన్ని చూసి ప్రజలు పొరపాటు పడుచున్నారు అని గ్రహించి వెంటనే తమ దుప్పటిని తీసి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై సూర్య కిరణాలు పడకుండా అడుగా నిలబడ్డారు. ఆపై ఓ రసూలుల్లాహ్ ! మీ పై ఎండ పడుతుంది. కావున నేను మీకు నీడను పడుతున్నాను అని అన్నారు. ఈ మృదు విధానం వలన వారు ప్రజల పొరపాటును చక్కదిద్దారు. " (దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 226-227)

ఈ ఘటనను గూర్చిన వివరాలను తెల్పుచూ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు బుఖారికి చెందిన ఒక కథనాన్ని అధారం చేసుకొని ఇలా వ్రాసారు: " బుఖారిలో బరాఅ బిన్ ఆజిబ్ రజి ఉల్లేఖనం గలదు. ఆ: హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు చేరుకున్న తరుణంలో అన్సారులకు కల్గిన ఆనందం, సంతోషంలను నేను మరల మరే ఇతర సందర్భాలలో చూడలేదు.

తిర్మిజి మరియు ఇబ్నే మాజాలో హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజి ఈ విధముగా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం విచ్చేసినప్పుడు మా మదీనా ప్రకాశిస్తున్న భావన మాలో కల్గింది. హుజూర్ (స) పరమపదించిన రోజును మించిన అంధాకారంను మరెన్నడు కూడ మదీనాకు కల్గలేదు.

స్వాగతించువారిని కలుసుకున్న తరువాత చరిత్రలో పేర్కొనబడలేని ఏదో ఒక కారణం వలన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నేరుగా నగరంలోకి ప్రవేశించలేదు. మదీనాకు కుడి వైపు రెండున్నర మైళ్ళ దూరంలో ఉన్నటు వంటి ఖుబా నగరం ద్వారా మదీనా నగరంలోకి ప్రవేశించారు. అక్కడ అన్సార్లకు చెందిన కొన్ని వంశాల వారు జీవిస్తున్నారు. వారిలో అమర్ బిన్ ఔఫ్ వంశం చాలా పేరుగాంచినది. ఆ కాలంలో ఆయా వంశానికి నాయకుడిగా కుల్సూమ్ బిన్ హిదమ్ కొనసాగుచున్నారు. ఖుబాకు చెందిన అన్సార్లు ఎంతో ఉత్సాహంతో హుజూర్ (స)కు ఘన స్వాగతం పలికారు. ఆ తరువాత హుజూర్ (స) కల్సూమ్ బిన్ హిదమ్ గృహములో బస చేశారు. హుజూర్ (స) కంటే ముందుగా ప్రస్థానం చేసినటు వంటి ముహాజిర్లు కూడ అప్పటి వరకు ఖుబాలోని కల్సూమ్ గృహం మరియు ఇతర అన్సార్ నాయకుల గృహాలలో బస చేయసాగారు. బహుశా ఈ కారణం చేతనే హుజూర్ (స) కూడ ముందుగా ఖుబాలో బస చేయాలని నిర్ణయించుకొని ఉండవచ్చును. ఒక క్షణంలోనే హుజూర్ (స) మదీనాకు చేరుకున్నారనే వార్త మదీనా వారందరికి చేరుకున్నది. ముసల్మానులందరు ఉత్సాహంతో, తండోపతండాలుగా హుజూర్ (స) వద్ద గుమికూడసాగారు. "

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం. ఏ పుట 264-265)

మస్జిద్ ఖుబా నిర్మాణంను గూర్చి ఈ విధముగా గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖుబాలో బస చేసిన సందర్భములో ఒక మస్జిద్కు పునాది వేశారు. దానినే మస్జిద్ ఖుబాగా పిలుస్తున్నారు. సహి బుఖారిలో చూసినచో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అమర్ బిన్ ఔఫ్ యొక్క వీధిలోనే 10 రోజుల కంటే ఎక్కువగా బస చేశారు. నిష్టాపరతతో కూడిన మస్జిద్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అందులో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ కూడ చదివారు. (బుఖారిచ కితాబుల్ మనాకిబుల్ అన్సార్, బాబ్ హిజ్రతున్నబియ్యు సల్లల్లాహు అలైహి వసల్లం వ అస్హాబిహి ఇలల్ మదీనతు, హదీస్ సంఖ్య 3906)

మరొక కథనములో ఈ విధముగా గలదు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అమర్ బిన్ ఔఫ్ తెగవారి కొరకు మస్జిద్కు శంకుస్థాపన చేశారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ మస్జిద్కు పునాది వేస్తున్నప్పుడు ముందుగా వారు ఖిబ్లావైపు ఒక రాయిని పెట్టారు. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి ఒక రాయిని తీసుకవచ్చి పెట్టారు. ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి మరొక రాయిని తీసుకవచ్చి హజ్రత్ అబూబకర్ రజి రాయి ప్రక్కన పెట్టారు. ఆ తరువాత అందరు నిర్మాణ పనులలో భాగస్వాములైనారు. మస్జిద్ ఖుబా నిర్మాణంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కూడ బరువైన రాళ్ళను తీసుకవచ్చేవారు. అవి బరువుగా ఉండడం వలన హుజూర్ (స) కడుపు కు తగిలేవి. ఆ తరువాత హుజూర్ (స) ఆ

రాయిని గోడలో అమర్చేవారు. కొంత మంది వచ్చి ఆ రాయిని ఎత్తడానికి ప్రయత్నించే వారు కాని ఆ రాయి లేచేది కాదు. ఆ దృశ్యాన్ని చూసి హుజూర్ (స) మీరు ఆ రాయిని వదలి పెట్టి వేరే రాయిని తీసుకవెళ్ళండి అని ఆదేశించేవారు. (రౌజుల్ అనఫ్ సంపుటి 2, పుట 332, తాసీస్ మస్జిద్ ఖుబా, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ )

మస్జిద్ ఖుబాను గూర్చి మరల ఇలా ఒక కథనము గలదు. ధార్మిక నిష్ఠాపరతతో ప్రారంభించిన మస్జిద్ ఈ మస్జిదే. కాని మరి కొన్ని ఇతర కథనాల ఆధారముగా మస్జిద్ నబ్వీని ఆ నిష్ఠాపరత గల మస్జిద్‌గా పేర్కొంటారు. సీరత్ హల్బియాలో ఈ విధముగా గలదు: ఆ రెండు కథనాలలో ఏలాంటి భేదభావాలు లేవు. ఎందుకనగా ఆ రెండు మస్జిద్‌లలో ప్రతి ఒక్కటి నిష్ఠాపరతతోనే ప్రారంభించడం జరిగింది. ఈ విషయాన్ని బలపర్చు కథనం హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజియల్లాహ్ అన్‌హుమాకు చెందినది గలదు. ఆ కథనం ప్రకారం వారి అభిప్రాయం మేరకు మదీనాలో ఉన్నటు వంటి మస్జిద్‌లన్నియు వాటిలో ఖుబా మస్జిద్ కూడ గలదు. నిష్ఠాపరతపైనే వాటికి శంకుస్థాపన చేయడమైనది. కాని ఏ మస్జిద్‌ను గూర్చి పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తులు అవతరించాయో ఆ మస్జిద్ మాత్రం ఖుబా మస్జిద్. (సీరతుల్ హల్బియతు, సంపుటి 2, పుట 75, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002)

10 లేదా 15 రోజులు బస చేసిన తరువాత జుమా రోజున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖుబా నుండి మదీనాకు బయలు దేరినారు. మార్గ మధ్యలో బనూ సాలిం బిన్ ఔఫ్ ప్రజల గృహాల మధ్యకు చేరుకోగా జుమా సమయం అయినది. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ముసల్మానులతో కలసి రనౌన లోయకు చెందిన మస్జిద్‌లో జుమా నమాజ్‌ను చదువించారు. ఆ జుమాలో 100 మంది పాల్గొన్నారు. రనౌన లోతట్టు ప్రాంతం మదీనాకు దక్షిణ దిశలో గలదు. హుజూర్ (స) ఆ మస్జిద్‌లో జుమా నమాజ్ సల్పిన తరువాత నుండి ఆ మస్జిద్‌ను మస్జిదే జుమాగా పిలుచుకోసాగారు. మదీనాలో హుజూర్ (స) చదివిన మొదటి జుమా అది. (సీరతుల్ హలబియతు సంపుటి 2, పుట 81, బాబ్ హిజ్రతు ఇలల్ మదీనతు , దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002)( సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్, పుట 349, బాబ్ హిజ్రతుర్రసూల్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2001)( అట్లస్ సీరత్ న్నబవ్వి (స) పుట 168)

ఆ మస్జిద్ ను తరువాత కాలంలో అక్కడ నిర్మించి ఉండవచ్చును. అక్కడ జుమా చదవడం వలన ఆ మస్జిద్‌కు జుమా మస్జిద్ అని నామకరణం చేయవచ్చును. మరల ఇలా గలదు. జుమా నమాజ్ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఒంటెపై ప్రయాణిస్తూ మదీనా వైపు బయలు దేరినారు. ఆ సమయంలో హుజూర్ (స) హజ్రత్ అబూబకర్ రజిను తమ వెనుకాల కూర్చొబెట్టుకున్నారు.

(షరఅ జర్కాని అలల్ మవాహిబ్ లిద్దుని సంపుటి 2, పుట 157, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1996)

బహుమానంను పొందాలనే ఆత్యశతో అనేకులు హుజూర్ (స)ను వెంబడించుటకు ప్రయత్నించారు.

ఈ ఘటన చారిత్రక గ్రంథాలలో ఈ విధముగా పేర్కొనడం జరిగింది. బురైదహ్ బిన్ ఉసైయిబ్ ఈ విధముగా తెలిపారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రాణాలతో గాని లేదా వారి పార్థివదేహాన్ని గాని తీసుకవచ్చిన వారికి 100 ఒంటెలను బహుమతిగా నిర్ణయించబడినప్పుడు నాలో కూడ అత్యాత మొదలైనది. కావున నేను బనూ సహమ్ తెగకు చెందిన 70 మందితో కలిసి హుజూర్ (స)ను పట్టుకోవడానికి బయలుదేరినాను. హుజూర్ (స)ను కలిసాను. హుజూర్ (స) నన్ను ఎవరు నీవు? అని అడిగారు. అందుకునేను బురైదహ్ అని సమాధానం ఇచ్చాను. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజిను చూస్తూ ఇలా అన్నారు. అబూబకర్ మన వ్యవహారం చల్లబడింది, చక్కబడింది. మరల హుజూర్ (స) నీవు ఏ తెగకు చెందినవాడవు ? అని అడిగారు. అందుకు నేను ఫలాన తెగకు చెందినవాడను అని సమాధానం ఇచ్చాను. హుజూర్ (స) అలాగైనచో శాంతియుతముగా ఉండుము అని అన్నారు. ఆ తరువాత ఎవరి కుమారుడవు? అని అడిగారు. అందుకు నేను బనూ సహమ్ కుమారుడిని అని సమాధానం ఇచ్చాను. అప్పుడు హుజూర్ (స) ఇలా అన్నారు. ఓ అబూబకర్ ! ఇతడు మీ తెగకు చెందినవాడే అని అన్నారు. అనగా మీ వంశీయుడే అని అర్థం. ఆ తరువాత బురైదహ్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను మీరు ఎవరు? అని అడిగాడు. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం నేను ముహమ్మద్ బిన్ అబ్దుల్లాహ్‌ను, అల్లాహ్ సందేశహరుడను అని సమాధానం ఇచ్చారు. అప్పుడు బురైదహ్ ఇలా అన్నాడు. అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యదైవుడు లేడని, ముహమ్మద్ (స) అతని దాసుడని, సందేశహరుడని నేను సాక్ష్యమిస్తున్నాను. అలా బురైదహ్ ఇస్లాంను స్వీకరించారు. అతనితో ఉన్న వారందరు కూడ ఇస్లాంను స్వీకరించారు. బురైదహ్ మరల ఇలా అన్నాడు. సకల సంకీర్తనలన్నియు అల్లాహ్‌కే చెందును. బనూ సహమ్ వారు మనస్పూర్తిగా ఎవరి బలవంతం లేకుండా ఇస్లాంను స్వీకరించింది. ఉదయం కాగానే బురైదహ్ హుజూర్ (స)తో ఓ రసూలుల్లాహ్ ! మీరు మదీనాలోకి ఒక పతాకంతో ప్రవేశించాలి. ఆ తరువాత అతడు తన తలపాగను తల నుండి తీసి దానిని తన బల్లెమునకు కట్టి హుజూర్ (స) ముందు నడవసాగాడు. అలా ముసల్మానులు మదీనాకు చేరుకున్నారు. (షరఅ జర్కాని అలల్ మవాహిబ్ లిదున్ని భాగం 2, పుట 148, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1996) ( సీరతుల్ హలబియ్యత్ సంపుటి 2, పుట 71, బాబుల్ హిజర్ ఇలల్ మదీనతు దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ )

సహి బుఖారిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా చేరు అంశంను గూర్చి హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజి కథనము ఈ విధముగా గలదు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు చేరుకున్నారు. మదీనా కంటే ముందు ఉన్నటు వంటి అమర్ బిన్ ఔఫ్ తెగకు చెందిన నగరంలో బస చేశారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిలో సుమారు 14 రోజుల పాటు ఉన్నారు. ఆ తరువాత బనూ నజ్జార్ వారిని పలిపించారు. వారు ఖడ్గాలు తీసుకొని వచ్చారు. ఆ దృశ్యం నాకు ఎంతగా గుర్తున్నదనగా ఒక విధముగా చెప్పదలచినచో ఇప్పుడు కూడ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఒంటెపై ప్రయాణం చేస్తున్నట్లుగా కనిపిస్తున్నది. హజ్రత్ అబూబకర్ రజి హుజూర్ (స) వెనకాల కూర్చున్నారు. బనూ నజ్జార్ తెగవారి సమూహం హుజూర్ (స) కు నలువైపులా ముందుకు సాగింది. అలా హుజూర్ (స) హజ్రత్ అబూ అయ్యూబ్ రజి గారి ఇంట్లోకి వెళ్ళి బస చేశారు.

(సహి బుఖారిచ కితాబు స్వలాత్, బాబ్ హల్ తన్‌బష్ ఖబూరు మష్రికిల్ జాహిలియ్యత్.. హదీస్ 428)

ఆ ఘటనను గూర్చి తెలియజేస్తూ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఇలా వ్రాసారు: " ఖుబాలో 10 రోజులకు పైబడి బస చేసిన తరువాత జుమా రోజున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా నగరంలోనికి బయలు దేరినారు. అన్సార్ మరియు ముహాజిర్లకు చెందిన ఒక గొప్ప సమూహం హుజూర్ (స) చుట్టూ గలదు. హుజూర్ (స) ఒంటెపై ప్రయాణిస్తున్నారు. హజ్రత్ అబూబకర్ రజి హుజూర్ (స) వెనకాల కూర్చున్నారు. ఈ బృందం నెమ్మది నెమ్మదిగా నగరం వైపుకు కదులుతున్నది. మార్గ మధ్యలోనే జుమా నమాజ్ సమయమైనది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూ సాలీం బిన్ ఔఫ్ వీధిలో నిలబడి అనుచరుల ముందు జుమాను గూర్చి ప్రసంగించారు. ఆ తరువాత జుమా నమాజ్ చదివించారు. చరిత్ర కారులు ఈ విధముగా వ్రాసారు. అంతకు ముందే జుమా నమాజ్ సల్పుటకు ఆదేశాలు ఉన్నా కూడ హుజూర్ (స) చదివిన మొదటి జుమా ఇదియే. ఈ జుమా తరువాత నుండియే క్రమం తప్పకుండా జుమా నమాజ్ సాంప్రదాయం కొనసాగింది. " (ఈ కథనము ద్వారా కూడ తెలియునదేమనగా ఆ మస్జిద్‌ను తరువాత కాలంలో నిర్మించారు.)

"జుమా నమాజ్ చదివిన తరువాత హుజూర్ (స) బృందం మరల నెమ్మది నెమ్మదిగా ముందుకు సాగడం ప్రారంభించింది. హుజూర్ (స) ముసల్మానుల గృహాల ముందు నుండి వెళ్ళుచున్నారు. ముసల్మానులు ఉత్సాహంతో, అభిమానంతో ఓ రసూలుల్లాహ్! మా ఇల్లు, మా సంపద అన్నియు మీకు అంకితం, మీ వద్ద మీ రక్షణకు కావలసిన సామాగ్రి కూడ ఉన్నది. కావున మీరు మా ఇంటికే రండి అని విన్నవించుకోసాగారు. హుజూర్ (స) వారి కొరకు శుభప్రదమైన దుఆలను చేస్తూ నెమ్మది నెమ్మదిగా మదీనా వైపు ముందుకు కదిలారు. ముసల్మాను మహిళలు, బాలికలు సంతోషంతో నిండిపోయి తమ తమ ఇళ్ళపై నిలబడి ఈ క్రింది పద్యాలను పాడసాగారు.

طَلَعَ الْبَدْرُ عَلَيْنَا مِنْ ثَنِيَّاتِ الْوَدَاعِ
وَجَبَ الشُّكْرُ عَلَيْنَا مَا دَعَىٰ لِلّٰهِ دَاعٍ

అనగా నేడు మాపై కూయే వాదఅ అనే లోయలో నుండి నిండు చంద్రుడు ప్రకాశిస్తున్నాడు. అందుకే దేవునికి కృతజ్ఞులుగా ఉండడం మాపై ఎల్లప్పటికి విధిగావించబడింది. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వచ్చారనే ఆనందంలో ఈ పద్యాన్ని ముసల్మాను పిల్లలు వీధులలో, సందులలో పాడుతూ తిరిగేవారు. మదీనాలోని నిగ్రోజాతి బానిసలు హుజూర్ (స) ఆగమనంను పురస్కరించుకొని

ఖడ్గపు ప్రదర్శనలను ప్రదర్శించసాగారు. హుజూర్ (స) నగరంలోకి ప్రవేశిస్తుండగా ప్రతి ఒక్కరు హుజూర్ (స) ముందు తమ ఇంట్లో బస చేయాలనే అభిలాషను వ్యక్తపరిచారు. ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి తమ సేవలను అందించసాగారు. హుజూర్ (స) అందరితో ప్రేమగా మాట్లాడారు. ఆపై ముందుకు వెళ్ళుచుండేవారు. చివరికి హుజూర్ (స) ఒంటె బనూ నజ్జార్ వీధిలోకి చేరుకున్నది. అక్కడ బనూ నజ్జార్ తెగవారు ఆయుధాలను ధరించి క్రమంలో నిలబడి హుజూర్ (స)కు ఘనంగా స్వాగతం పలకడం కోసం వేచి ఉన్నారు. తెగకు చెందిన యువతులు దప్పులు వాయిస్తూ ఈ పద్యాన్ని పాడసాగారు.

نَحْنُ جَوَارٍ مِنْ بَنِي نَجَّارِ    يَاحَبَّذَا مُحَمَّدًا مِنْ جَارِ

అనగా మేము బనూ నజ్జార్ తెగకు చెందిన యువతులము. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మా వీధిలో బస చేయుటకు వచ్చారు. ఇది మాకు ఎంతటి అదృష్టము.

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు పుట 266-267)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అబూబకర్ రజి తమ తమ కుటుంబ సభ్యులను మదీనాకు తీసుకవచ్చే అంశంను గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: " కొంత కాలం తరువాత హుజూర్ (స) తమ స్వతంత్ర బానిస " అనగా మదీనా చేరుకున్న కొంత కాలం తరువాత " జైద్ రజిను మక్కాకు పంపించి హుజూర్ (స) కుటుంబ సభ్యులను తీసురమ్మని ఆదేశించారు. ఎందుకనగా మక్కా వారు ఊహించని ఈ ప్రస్థానం వలన చాలా వరకు ఆందోళనకు గురైనారు. అందుకే కొంత కాలం వరకు హింసించడం, బాధించడం వంటి వాటిని మానుకున్నారు. ఆ ఆందోళన కారణంగానే రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అబూబకర్ రజిల కుటుంబీకులను వదిలి పెట్టుటకు మక్కా వారు ఎలాంటి అభ్యంతరంను తెలుపలేదు. అందుకే వారందరు క్షేమముగా మదీనాకు చేరుకున్నారు. ఈ మధ్య కాలంలోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొనుగోలు చేసిన స్థలంలో ముందుగా హుజూర్ (స) మస్జిద్ నిర్మాణ కార్యక్రమాలను ప్రారంభించారు. ఆ తరువాత తమ కోసం, తమ అనుచరుల కోసం ఇళ్ళను నిర్మించారు. "

(దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 230)

మదీనాకు ప్రస్థానం చేసిన తరువాత హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి సనఅలో హజ్రత్ ఖుబైబ్ బిన్ అసాఫ్ ఇంట్లో బస చేశారు.

సనఅ మదీనాకు చెందిన గ్రామాలలోని ఒక గ్రామం. ఇది మస్జిదే నబ్వీకి సుమారు 2 మైళ్ళ దూరంలో ఉంటుంది. హజ్రత్ ఖుబైబ్ రజి బనూ హారిస్ బిన్ ఖజ్రజ్ తెగకు చెందినవారు. మరొక కథనం మేరకు హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ ఖారిజ బిన్ జైద్ ఇంట్లో బస చేసినట్లు గలదు.

(సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్, పుట 348, బబ్ హిజ్రతు రసూలు సల్లల్లాహు అలైహి వసల్లం దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బేహ్రూత్ 2001)

మరికొన్ని కథనాల మేరకు హజ్రత్ అబూబకర్ రజి సనఅలో తమ ఇంటిని మరియు వస్త్రాలను తయారు చేయు కార్మాగారాన్ని నిర్మించినట్లు గలదు. (మఖాలాతు సీరత్, సంపుటి 3, పుట 131, మక్తబల్ ఇస్లామీయ లాహోర్ 2016)

దాని ద్వారనే వారు వ్యాపారం ప్రారంభించారు. ఈ ప్రస్తావన ఇన్షా అల్లాహ్ ఇక ముందు కూడ కొనసాగుతుంది.

ప్రస్తుతం నేను కొంత మంది మృతుల విశిష్టతలను ప్రత్యేకతలను గూర్చి ప్రస్తావిస్తాను. వారిలో మొదటి ప్రస్తావన చౌద్రీ అస్గర్ అలీ కలార్ గారిది. వీరు దైవ మార్గంలో ఖైదీ చేయబడ్డారు. వీరు ముహమ్మద్ షరీఫ్ కలార, బహల్పూర్ గారి కుమారుడు. జనవరి 10వ తేదిన జైలులో అన్యారోగ్యమునకు గురి కాగా, అక్కడే ఆసుపత్రిలో చేర్పించారు. అయినా వారు మృతి చెందారు ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. ఈ విధముగా కూడ వీరు అమరులలో పరిగణింప బడుదురు.

వివరాలను చూసినట్లైతే దివి 24 సెప్టెంబర్ 2021న పోలీస్ స్టేషన్ బాగ్డాఉల్ జదీద్ బహల్ పూర్లో సి-295 క్రింద నవూజ్ బిల్లాహ్ ప్రవక్తను అవమానించారనే ఆరోపణల క్రింద కేసును ఫైల్ చేశారు. అహ్మదీయులపై వెంటనే ఈ చట్టం క్రింద కేసులు పెడుతుంటారు. 26 సెప్టెంబర్ న పట్టుకున్నారు. పట్టుకున్న తరువాత వీరిని బహల్పూర్ జైలుకు తరలించారు. జైలులో అనారోగ్యానికి గురైనారు, రక్తపు వాంతులు చేసుకున్నారు. జనవరి 4, 2022వ తేదిన వీరిని బహల్పూర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడే వైద్యం ప్రారంభించారు. కాని జనవరి 10వ తేదినా ఉదయం ఫజర్ కంటే ముందు దైవఖైదిగానే జైలులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి ఇలైహి రాజిఊన్. మృతి చెందునాటికి 70సం॥ వయస్సు గలదు.

మృతుని బేలుకు సంబంధించిన వ్యవహారం కోర్టులో కొనసాగుతూనే ఉంది. జనవరి 8వ తేదిని విచారణ నిర్ణయించగా, పోలిసులు కోర్టుకు రికార్డును సమర్పించలేదు. కావున జడ్జిగారు జనవరి 11వ తేదికి వాయిదా వేశారు. కాని తీర్మాణం కంటే ముందే వీరు తమ దైవసన్నిధికి చేరుకున్నారు. మృతుడు 3 నెలల 15 రోజులు దైవఖైదిగా జీవితం గడిపారు.

మృతుడు 1971లో బాల్యంలో 10వ తరగతి చదివిన తరువాత స్వయముగా బైఅత్ చేసి అహ్మదియ్యత్ను స్వీకరించారు. వారి వంశంలో వారొక్కరే అహ్మదీయులు. అహ్మదియ్యత్ను స్వీకరించిన తరువాత వ్యతిరేకతలను ఎదుర్కొన్నారు. అయినా కూడ నిలకడతోనే ఉన్నారు. ఏఫ్, సి, కాలేజ్ నుండి ఎం.ఎస్ సి మ్యాథ్స్లో డిగ్రి పొందారు. విద్యనభ్యసించుచున్న తరుణంలో అహ్మదియ్యత్ వలన వారి తల్లిదండ్రులు వారికి ఆర్థిక సహాయంను అందించకుండా నిరాకరించారు. అహ్మదియ్యత్ను వీడినప్పుడే ఆర్థిక సహాయంను అందిస్తామని షరతును విధించారు. అయినా కూడ మృతుడు స్థిరముగానే ఉన్నాడు. పిల్లలకు ట్యూషన్ చెప్పి తన చదువుకు కావలసిన ఖర్చులను సమకూర్చుకునేవాడు. మొత్తానికి మృతుని తండ్రి మృతుని స్థిరత్వంను, విశ్వాసంను చూసి ప్రభావితుడై తరువాత వ్యతిరేకించడంను వదిలి పెట్టాడు. అందుకు కారణం అహ్మదీ కొడుకు అహ్మదీయేతర తండ్రి ఆస్థి నుండి ఎక్కడ దూరం చేయబడుతాడో అనే ఆందోళన కూడ వారి తండ్రికి ఉండేది. అందుకే వారి తండ్రి వారి జీవితంలోనే మృతుని భాగాన్ని మృతుని పేరుమీద మార్చినాడు. వారి తండ్రి వారి విషయంలో ఈ పుణ్య కార్యమును తలపెట్టనాడు. మృతుడు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన 1/8 భాగంను వసియ్యత్ చేశాడు. ఆర్థిక ప్రోత్సహాకాలలో కూడ ముందుండేవారు. నూతన సంవత్సరపు ప్రకటన కాగానే వంద శాతపు వాగ్దానమును పూర్తిగా చెల్లించేవారు. ఖిలాఫతే అహ్మదియ్యత్తో చాలా అమితమైన అభిమానం ఉండేది. జీవిత సమర్పితులు, కేంద్రీయ అతిథులకు చాలా గౌరవ మర్యాధలు ఇచ్చేవారు. ఆతిథ్య విశిష్టత వారిలో చాలా ప్రత్యేకముగా కనిపించేది. జమాఅత్ పర్యటనల కోసం ఎల్లప్పుడు తమ వాహనాలను ఇచ్చేవారు. ప్రచార కార్యక్రమాలలో చాలా చురుకుగా ఉండేవారు. చాలా ధైర్యవంతులు, సహస వంతులైన ప్రచారకర్త. అల్లాహ్ తాలా అనేక మంది ఉత్తములకు వారి ద్వారా అహ్మదియ్యత్ను స్వీకరించు భాగ్యమును కల్పించాడు. నమాజ్ మరియు ఉపవాసాలే గాకుండా క్రమం తప్పకుండా పాటించేవారు. పేదల పెన్నిది, స్వచ్ఛంద సేవలు చేయువారు, ప్రజల శ్రేయస్సు కోరువారు. వంశంలో వ్యతిరేకత ఉన్నప్పటికి ఆర్థిక మరియు గుణగణాల పరంగా ఎన్నో సేవలు చేశారు. మృతునికి అమరుడు కావాలనే చాలా పెద్ద ఆకాంక్ష ఉండేది. అల్లాహ్ తాలా ఈ విధముగా వారికి అనుగ్రహించాడు.

మృతుని భార్య ఇలా వ్రాసారు: జైలులో ఉన్నప్పుడు కలవడానికి వెళ్ళినప్పుడు మృతుడు ఇలా అన్నాడు. అల్లాహ్ తాలా వైపు నుండి వారికి మూడు సార్లు శాంతియుతమైన జీవితపు సందేశం లభించినది. ఇతర స్వప్నాల ద్వారా వారు జైలు నుండి తన పార్థివ దేహం బయటికి వస్తున్నట్లు చూసినట్లుగా చెప్పుకొచ్చారు. మృతుడు నాజిం అన్సారుల్లాహ్, జయిం ఆలా బహావల్ పూర్, సెక్రటరి దావతే ఇలల్లాహ్, సెక్రటరి ఇస్లాహ్ వ ఇర్షాద్ జిల్లాగా సేవలందించు భాగ్యము లభించినది. మృతుడు జిల్లా ఖాజిగా కూడ కొనసాగుచున్నారు. మృతుడు తన జ్ఞాపకార్థం తన భార్యతో పాటు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తెను జ్ఞాపకార్థంగా వదిలి పెట్టినారు. వారి కుమారుడు ఒకరు బయటి దేశంలో ఉంటున్నాడు. కుమార్తె కెనాడాలో ఉంటుంది. అల్లాహ్ తాలా అస్గర్ అలీ కలార గారిని మన్నించుగాకా!, కరుణించుగాకా!, వారి స్థాయిని పెంచుగాకా!, వారి కుటుంబ సభ్యులకు సహనంను ,ఓర్పును ప్రసాదించు గాకా!. వారి తండ్రి అడుగుజాడలో నడిచే భాగ్యమును కల్పించుగాకా!

ఇతర దైవ ఖైదీల కోసం కూడ దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా వారిని త్వరగా విడుదల చేయు సామాగ్రిని ఏర్పాటు చేయుగాకా!.

రెండవ ప్రస్తావన మిర్జా ముంతాజ్ అహ్మద్ గారిది. వీరు వకాలత్ ఊలియా రబ్వా సేవకులు. 85 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. అల్లాహ్ తాలా అనుగ్రహం మేరకు వారు వసియ్యత్ చేశారు. వారి వంశంలో అహ్మదియ్యత్ వారి తండ్రిగారైన కేప్టెన్ డాక్టర్ షేర్ ముహమ్మద్ అలీ గారి ద్వారా చేరింది. వారు 1923లో బైఅత్ చేశారు. మిర్జా ముంతాజ్ గారు ఏప్రిల్ 1964లో ఆమానత్ తహ్రీకే జదీద్ లో పరిశీలనాధికారిగా

సేవలందించడం ప్రారంభించారు. అలా తమ తుది శ్వాస వరకు అనగా 58 సంవత్సరాలుగా సేవలందించు భాగ్యమును పొందుతూ వచ్చారు. వారి వివాహం చౌద్రీ జఫరొద్దీన్ బెంగాలి గారి కుమార్తె మాజిద భేగంగారితో జరిగింది. వారి ద్వారా అల్లాహ్ తాలా మృతుడికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తెను అనుగ్రహించాడు.

వారి మనుమడు ఖాలిద్ మన్సూర్ గారు ఇలా వ్రాసారు: మా తాతా గారు ఎల్లప్పుడు జమాఅత్ సేవ చేయాలని మాకు సూచిస్తూ ఉండేవారు. ఎల్లప్పుడు సామూహికముగా నమాజ్ సల్పుటకు ప్రయత్నించాలని చేప్పేవారు. మరల ఇలా తెలిపారు. మా తండ్రిగారి మరణం తరువాత తాతగారే మమ్ములను పోషించారు. కాని ఎన్నడు తండ్రి లేని లోటును రానివ్వలేదు. వారు ఎల్లప్పుడు మాకు మిత్రులుగానే ఉండేవారు. ఎప్పుడు చూసిన జమాఅత్‌సేవకే అంకితమై కనిపించేవారు. ఒక ఆదర్శవంతమైన స్నేహితుడు. జమాఅత్‌కు కూడ ఒక ఆదర్శవంతమైన సేవకుడు. ప్రతి ఒక్కరిని ప్రేమగా, ఆప్యాయతతో చూసుకునేవారు. సమయ పాలనను చాలా కఠినముగా పాఠించేవారు. దాని ప్రాధాన్యతను కూడ తెలిపేవారు.

వారితో పని చేయు మరొక సేవకుడు సయీద్ నాసిర్ గారు ఇలా తెలిపారు: చాలా కాలం నుండి వారితో కలిసి పని చేయు అవకాశం నాకు లభించినది. ఎంతో స్పష్టముగా పని చేసేవారు. తమ పనిని పూర్తి చేసివెళ్ళేవారు. తమ మిత్రుల పనిలో కూడ సహకరించేవారు.

ఒక మురబ్బి లుక్మాన్ సాఖిబ్ గారు ఇలా తెలిపారు: వారు వయస్సు మళ్ళిన వారే అయినను వారు తమ కార్యకలాపాలను ఎంతో పద్దతిగా, ఉత్తమముగా నిర్వహించేవారు. వారి తుది శ్వాస వరకు కూడ వారి జ్ఞాపకార్థం చాలా అద్భుతంగా పని చేసింది. గత సంవత్సరాలలో ఏ తీర్మాణం చేయబడిందో వెంటనే చెప్పేవారు. ఈ వ్యవహారపు తీర్పు ఫలాన ఫైల్‌లో, ఫలాన చోట ఉన్నదని కూడ చెప్పేవారు. నిజాయితితో కూడిన హాస్యాన్ని ఇష్టపడేవారు. తద్వారా ఆనందం కూడ పొందేవారు. కాని అనవసర విషయాలను గూర్చి మాట్లాడం, పని వదిలి ముచ్చట్లు పెట్టడం వారికి ఏ మాత్రం ఇష్టముండేది కాదు. సమయానికంటే ముందే నిర్ణయిత పని పూర్తి అయినచో మిగిలిన సమయంలో ఆఫీసులోని కుర్చిలోనే కూర్చొని పాత ఫైల్‌ను అధ్యాయనం చేసేవారు.

డాక్టర్ సుల్తాన్ ముబష్షిర్ గారు కూడ ఇలానే వ్రాసారు: వారిలో చాలా వినమ్రత ఉండేది. ఒక సీనియర్ సేవకుడైనప్పటికి ఆసుపత్రికి ఎప్పుడు వచ్చిన కూడ తమ నెంబర్ వచ్చేవరకు ఎదురు చూసేవారు. ఎప్పుడు కూడ తొందర పాటును ప్రదర్శించలేదు. వారిలో కృతజ్ఞత భావం కూడ అధికముగానే ఉండేది. పరోపకార స్వభావం కూడ ఎక్కువగానే ఉన్నది. సహనం, ఓర్పు కూడ ఉన్నది. చాలా కాలం నుండి వస్తున్న అనారోగ్యమే అయినప్పటికి, ఎలాంటి బాధను, అసహనాన్ని వ్యక్త పర్చకుండా ఉండేవారు. ఒకరిద్దరు తోటి సేవకులు గాకుండా మరెవరు కూడ వారికి మిత్రులు లేకుండెను.

నేను కూడ వారిని ఎప్పుడు మౌనంగా ఉండడాన్నే చూశాను. తమ కొందరు మిత్రులతో కలసి ఇంటి నుండి ఆఫీసుకు, ఆఫీసు నుండి ఇంటికి వచ్చేవారు, పోయేవారు. కాని చాలా కష్టపడి పని చేసేవారు. ఎంతో స్వచ్ఛతతో, విధేయతతో సేవలందించేవారు. జీవితాన్ని గడిపారు.

అల్లాహ్ తాలా వారిని కూడ కరుణించుగాకా!, వారిని కూడ మన్నించు గాకా!, వారి సంతానికికి కూడ వారి సత్కార్యములను ఆచరించు భాగ్యమును కల్పించుగాకా!.

మరల ప్రస్తావించబడు వారు కర్నల్ రిటైర్డు డాక్టర్ అబ్దుల్ ఖాలిక్ గారిది, ఫజ్‌లే ఉమర్ ఆసుపత్రి మాజి ఎడ్మినిస్ట్రేట్ గారిది. 97 సంవత్సరాల వయస్సులో వీరు కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వీరు వసియ్యత్ చేశారు. వారి వంశంలో అహ్మదియ్యత్ వారి తండ్రిగారైన మియాఁ ముహమ్మద్ ఆలం గారి ద్వారా వచ్చింది వారు 1919లో బైఅత్ చేశారు. కాని డాక్టర్ అబ్దుల్‌ఖాలిఖ్ గారు 1938లో బైఅత్ చేశారు. వారు తమ బైఅత్ వివరణను గూర్చి తెల్పుచూ ఇలా వ్రాసారు: మా తండ్రి గారు అల్‌ఫజల్ తప్పించుకునేవారు. దానిని చదవడం ద్వారా నాకు అమ్మదియ్యత్ పట్ల ఆసక్తి పెరిగింది. 1938లో మేము ముగ్గురం సోదం సోదరీమణులం బైఅత్ చేశాము. మా తల్లిగారు నమాజ్ మరియు ఉపవాసాలను క్రమం తప్పకుండా కొనసాగించేవారు. మేము బైఅత్ చేసిన కొన్ని రోజులకు వారు కూడ బైఅత్ చేశారు. మరల ఇలా తెలిపారు:1939 నాటి జూబ్లీ జల్సాలో మేము మొదటి సారిగా ఖాదియాన్‌కు వెళ్ళాము. ఆ తరువాత నుండి వరుసగా జల్సాకు వెళ్ళే అవకాశం లభించినది. వీరి భార్య 1987లో మృతి చెందారు. వీరికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తేలు ఉన్నారు.

వారి ఒక కుమారుడు డాక్టర్ అబ్దుల్ బారి ఇస్లామాబాద్ జమాఅత్‌కు అమీర్‌గా కొనసాగుచున్నారు. 1974లో భుట్టో ప్రభుత్వం అహ్మదీయులను ముస్లిమేతరలుగా ప్రకటిస్తూ దౌర్జన్య పూరిత చట్టాన్ని తయారు చేసినప్పుడు డాక్టర్ గారు ప్రభుత్వ ఉద్యోగానికి రాజినామా సమర్పించారు. నుస్రత్ జహాఁ స్కీం అనుసరించి తమ సేవలను అందించసాగారు. కేంద్రం నుండి వారిని 1977లో సేరలేవన్‌కు పంపించారు. అలా వారికి 3 సంవత్సరాల వరకు మానవసేవ చేయు భాగ్యమును పొందారు. మరల 1992లో పి, అయి,ఏ తాషికంద్ కొరకు సర్విస్ ప్రారంభించగా డాక్టర్ గారు ఆ సందర్భమును అవకాశముగా మలుచుకొని తాషికంద్ మరియు అజ్బకిస్తాన్‌లకు వఖ్ఫే ఆర్జి చేయుటకు వినతి పత్రాన్ని సమర్పించగా, కేంద్రం ఆమోదం తెలిపింది. వారు తమ చిన్న చెల్లలితో కలిసి సమర్ఖంద్, బుఖారలో వఖ్ఫేఆర్జి చేశారు. అక్కడ వారు మానవసేవను చాలా పెద్ద మొత్తంలో అందించారు. అహ్మదియ్య సందేశాన్ని చేరవేయు భాగ్యము వారికి లభించినది. 1994లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌రాబేహ్ రహ్మ ఫజలే ఉమర్ ఆసుపత్రి రబ్వాకు అడ్మినిస్ట్రేట్‌గా నియమించారు. అలా వారు 2005వరకు సుమారు 10 సంవత్సరాల వరకు సేవలందించు భాగ్యమును పొందారు. వారి కాలంలో ఫజలే ఉమర్ ఆసుపత్రిలో నూతనంగా మరియు విశాలమైన ప్రాంగణంగా చాలా నిర్మాణాలు జరిగాయి. చాలా ప్రణాళికలు పూర్తి చేయబడ్డాయి. వారిని గూర్చి ఒక బాలుడు కూడ ప్రస్తావించాడు. 80, 81 సంవత్సరాలకు చేరుకున్న తరువాత కూడ వారిలో ఉన్నటు వంటి సేవా దృక్పథం యువకుల వలే కనిపించేది. కాని వారికి వృదాప్యం వచ్చిందనే భావన వారికి కల్గినందున వారు 2005లో రీటైర్మేంట్ కు ధరఖాస్తు చేసుకోగా, వారి ధరఖాస్తును ఆమోదించడమైనది. అక్కడి నుండి వారు ఇస్లామాబాద్‌కు చేరుకొని తమ నివాసంను ఏర్పర్చుకున్నారు. అక్కడ ఇస్లామాబాద్‌లో ప్రాంతీయ ఖాజిగా బాధ్యతలు చేపట్టారు.

వారి పెద్ద కుమారుడు డాక్టర్ అబ్దుల్ బారి ఇలా తెలిపారు: తమ సంతానపు ఆధ్యాత్మిక శిక్షణ మరియు సుగుణాల విషయంలో ఎల్లప్పుడు చింతనను కల్గి ఉండేవారు. ఉదయం , సాయంత్రం ఖుర్ఆన్ మజీద్ పారాయణం చేసేవారు. చాలా ప్రియమైన దినచర్యవారిది. ముఖ్యమైన తీర్పులో వారు ఎల్లప్పుడు ఖుర్ఆన్‌ను అనుసరించే తీర్పు నిచ్చేవారు.

వారి అల్లుడు డాక్టర్ ముజఫర్ అలి నాసర్ గారు వీరు జిల్లా వావ్‌కెంట్‌కు నాయబ్ అమీర్‌గా కొనసాగుచున్నారు. వారు ఇలా తెలిపారు: నేటి వరకు నేను అలా రోజంతయు పారాయణం చేస్తుండగా ఎవరిని చూడలేదు. వారికి ఖుర్ఆన్‌తో చాలా ప్రేమాభిమానాలు ఉండేవి. ఒకసారి ఆసుపత్రి నుండి డిచార్జ్ అయినప్పుడు స్టాఫ్ మొత్తం మాకు ఖుర్ఆన్ ఇక ముందు ఎవరు వినిపిస్తారు అని నిరాశకు గురైనారు. చలి మరియు ఎండకాలంలో తహజ్జుద్‌ను క్రమం తప్పకుండా సల్పేవారు. మా కోసం ఒక ఆదర్శం. ఖిలాఫత్ మరియు జమాఅత్ పట్ల చాలా అభిమానం గలవారు. చాలా సాధారణమైన జీవితాన్ని జీవించేవారు. ఎలాంటి ఫిర్యాదులు చేసేవారు కాదు.

వారిసోదరుడి మనుమడు అబ్దుస్సమద్ రజ్వీ గారు ఇలా వ్రాసారు: వారు అల్లాహ్ సంతోషం పొందడం కోసం అన్ని రకాల ఇబ్బందులను బాధలను భరించారు. తమ సంతోషాలను వదిలి వేసేవారు. మరల ఇలా అన్నారు. రబ్వాలోని వారి ఇంట్లో చాలా సార్లు బస చేయు అవకాశం నాకు లభించినది. వారి వ్యక్తిత్వం నా


**అహ్‌దీస్ బోధనలు**

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671)

**దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

**అహ్‌దీస్ బోధనలు**

**"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినపుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్)

**దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

కోసం దైవ నిదర్శనం కోసం ఒక ఆదర్శం. వారి తహజ్జుద్ నమాజ్ అసాధారణమైన ఉదాహరణగా ఉండేది. ఖిలాఫత్ పట్ల వారిలో గౌరవ మర్యాధలు చాలా ఇమిడి ఉన్నాయి. అవే మాకు ఉత్తమ క్రమశిక్షణను ఇచ్చాయి.

ఫజలే ఉమర్ ఆసుపత్రి డాక్టర్ అబ్దుల్ ఖాలిక్ గారు ఇలా తెలిపారు: డాక్టర్ గారు ఆసుపత్రిలో ఉన్నటు వంటి నవయవ్వన డాక్టర్లను చాలా ప్రేమతో చూసుకునేవారు. జూనియర్ డాక్టర్స్‌కు మంచి అనుభవాన్ని, శిక్షణ నేర్పించాలని సీనియర్ డాక్టర్లకు సూచించేవారు. ఆసుపత్రి ధనమును ఎంతో న్యాయవంతముగా పొదుపుగా ఖర్చు చేసేవారు. పేదవారికి, నిస్సహాయులకు తమ స్వంత డబ్బులతో సహాయాన్ని అందించేవారు.

డాక్టర్ ముహమ్మద్ అహ్మద్ అష్రఫ్ గారు ఇలా తెలిపారు: చాలా నిర్మలత్వంను, సున్నితత్వంను, కరుణా స్వభావాన్ని కల్గి ఉండేవారు. చాలా ప్రేమాభిమానాలను చూపించేవారు. ఎక్కువగా మాట్లాడే అలవాటు లేకుండెను. కాని నిర్వహాణ పరంగా చిన్న చిన్న అంశాలపై దృష్టి సారించేవారు. పద్దతులను పాటించేవారు. వక్ఫ్‌ఆర్జి కొరకు ఇతర డాక్టర్లను తయారు చేసేవారు. ఫజలే ఉమర్ ఆసుపత్రికి వచ్చి సేవలందించండి అని ప్రోత్సహించేవారు. తమ కుమారులను, అల్లుల్లను కూడ పిలిచేవారు.

అల్లాహ్ తాలా మృతుని మన్నించుగాకా!, కరుణించుగాకా!, వారి సత్కార్యములను వారి సంతానం అనుసరించు భాగ్యాన్ని కల్పించు గాకా!

నమాజ్‌ల తరువాత వారందరి పరోక్ష ప్రార్థనలు చదివించుతాను.

---

(1వ పేజి తరువాత) ఫలితముగా మానవుడు నాశనమగును. నదుల కోసం నీరు ఉండదు. ఆ నీరంతయు ఒక్కసారిగా సముద్రంలో కలిసిపోవును. ఒకవైపు ప్రపంచమంతయు నీటితో నిండిపోయి ఉన్నచో మరోవైపు సంవత్సరాల వరకు నీటి నిలువలు లేకుండా పోవును. చంద్రుడిని, నక్షత్రాలను వేరు చేసినచో వాటి ప్రభావంతో జన్మించే, పెరిగి పెద్దవి అయ్యే ప్రతీది ప్రభావంను కోల్పోవును. ఫలితముగా భూమి తన స్థితి కోల్పోవును. సూర్యుని వేరు చేసినచో మేఘాల పరంపర కనుమరుగు అవుతుంది. ప్రజలు నీటి కోసం కష్టాలు పడుతారు. కూరగాయలు పండడం ఆగిపోవును. మానవుని ఆరోగ్యం చెడిపోతుంది. వారి జంతువులకు గడ్డి కూడ పుట్టదు. కావున ఒక విధముగా చూసినచో ఇవన్నియు కలిసియే మానవునికి సేవలందిస్తున్నాయి. దీని ప్రతి భాగం మరో భాగపు తయారికి మూలం. ఈ పరిస్థితి నెలకొన్నచో మరి రెండు దేవుళ్ళ సింధాంతం ఏ విధముగా సరి అవుతుంది. ఒకవేళ ప్రపంచాన్ని ఎందరో దేవుళ్ళు కలిసి సృష్టించినచో ఫలాన దేవుడు ఫలాన భాగాన్ని సృష్టించాడు అని చెప్పుకోవడానికి వీలుగా ఉండే ఆ భాగాలు ఏవి?. ఒకవేళ ఈ ప్రపంచ మంతయు ఒక గొలుసు కట్టులోనే ముడి పడియున్నదని భావించినచో మరి ఈ ప్రపంచాన్ని సృష్టించిన వాడు కూడ ఒకే దేవుడు అని అంగీకరించి వలసి ఉంటుంది. అలా కానిచో ఈ విశ్వం మొత్తాన్ని సృష్టించుటకు దేవునికి శక్తి సామర్ధ్యములు లేవని అందుకే చాలా మంది దేవుళ్ళు కలిసి భాగాలను పంచుకున్నారని, ముందుగానే ఏర్పచ్చుకున్న ప్రణాళిక ప్రకారం ప్రతి ఒక్కరు తమ తమ భాగాలను సృష్టించారని నమ్మవలసి ఉంటుంది. కాని ఈ సిద్ధాంతం అన్యారాధుల సిద్ధాంతం కూడ కాదు. పైగా ఇది విజ్ఞతకు పూర్తి భిన్నముగా ఉండును. ఎందుకనగా అంతరించు పోవు రూపాలు ఎన్నడు దేవుడు కాలేడు. కావున ఈ ఆధారమును దృష్టియందుంచుకున్నచో ఒకే ఒక ఫలితము వెలువడుతుంది. అదేమనగా ఇలాహుకుం ఇలాహున్ వ్వాహిద్ మీ దేవుడు ఒక్కడే ఉన్నాడు.

మొదటిలో సూక్తిలో తెల్పబడిన రెండవ అంశమేమనగా ఎవరినైతే దేవుడు అని పిలుచుకున్నారో వారందరు మరణించారు. కావున వారందరు మృతి చెందినచో కేవలం ఒకే ఒక్కడు మిగిలి యుండును. అతడే మృత్యువు కంటే ఉన్నతుడు. (తఫ్సీరే కబీర్, సంపుటి 4, పుట 151, ప్రచురణ 2010 ఖాదియాన్).

| | |
|---|---|
| **వర్తమాన ఖలీఫా వాఖ్యములు** | **"అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గే ఆందోళన కూడ దూరం కాదు. "** **(జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)** |

**దుఆ ఆశించువారు:** ***Darga sb, jamat AhmadiyyaVizag (A.P)***

(2వ పేజి తరువాత) ఇన్‌షాఅల్లాహ్. అందుకే ఎప్పుడైనా పాఠశాలల, కళాశాలల, విశ్వవిద్యాలయాలకు వెళ్లి ఇస్లాం పరిచయం చేస్తున్నప్పుడు నేడు ప్రపంచము ఎదుర్కొంటున్న సంక్షోభమునకు ఇస్లామీయ బోధన ద్వారా పరిష్కారము వివరించినప్పుడు ప్రొఫెసర్లు, ఉపాధ్యాయులు తమ విద్యార్థులకు ఈ విషయములను తెలుపుదురు. ఇన్‌షాఅల్లాహ్.

పాఠశాలల, కళాశాలల, విశ్వవిద్యాలయాలలో ప్రచారము చేయుటకు హుజూరె అఖ్దస్ ద్వారా ఆమోదము పొందిన ప్రణాళికలో మొత్తం 20 అంశములు వున్నాయి.

ఈ 20 అంశముల అసలు ఉద్దేశము ఏమనగా మనము పాఠశాలల, కళాశాలల, విశ్వవిద్యాలయాల ప్రిన్సిపాల్ గార్లు, ప్రొఫెసర్లు, ఉపాధ్యాయులతో సత్సంబంధములు ఏర్పడినప్పుడు వారు తమ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలకు వచ్చి తమ విద్యాధర్థుల కొరకు సెమినార్, వర్క్‌షాప్ నిర్వహించి ఇస్లాం, అహ్మదియ్యత్, వర్తమాన ఖలీఫా గురించి పరిచయం చేయండని మనకు అవకాశము ఇచ్చెదరు. అల్లాహ్ తఆలా కృపానుసారము ఇప్పటికే భారత దేశములోని అనేక రాష్ట్రములలో ఇటువంటి సెమినార్, వర్క్‌షాప్ నిర్వహించే అవకాశము లభిస్తున్నది. అల్‌హందులిల్లాహ్. నేటి విద్యార్థులే రేపటి భారత దేశ భవిష్యత్తు అగుదురు. వారికి ఇస్లాం స్వచ్ఛమైన సందేశము అందుతుంది. అల్‌హందులిల్లాహ్.

**ప్రచార దినోత్సవము కొరకు ప్రణాళిక:**

ప్రచార దినోత్సవము అనగా జమాఅత్ పరంగా ప్రతి జమాఅత్‌లో ప్రతి ఆదివారము ఎలా ప్రచారము చేయాలి, ప్రతి ఆదివారము ఎవరెవరికి ప్రచారము చేయాలి అనే విషయము గురించి మొత్తం 9 పుటలలో గల ప్రణాళిక రూపొందించి అన్ని జమాఅత్‌లకు పంపబడినది. అల్లాహ్ తఆలా కృపానుసారము దీనిని ఆచరించడం జరుగుతుంది.

క్రమం తప్పకుండా ఆమోదిత ప్రణాళిక ప్రకారము భారత దేశములోని ప్రతి జమాఅత్‌లో ప్రతి ఆదివారము ప్రచారము చేసినచో అల్లాహ్ తఆలా కృపానుసారము అధికాధిక ప్రజలకు ఇస్లాం నిజమైన సందేశము చేరును. ఇన్‌షాఅల్లాహ్.

చివరలో నేను మరో ప్రణాళికను ప్రస్తావించదలచితిని. ఈ ప్రణాళిక కూడ నూరుల్ ఇస్లాం విభాగము తరపున అన్ని జమాఅత్‌లకు పంపనైనది. ఇది ప్రచారకుల శిక్షణ గురించి గల ప్రణాళిక. దశలవారీగా ఎలా ప్రచారము చేయాలో ప్రణాళిక మనకు నేర్పిస్తుంది. వారితో రెండవ సారి కలిసినప్పుడు మరల ఎలా ప్రచారము చేయాలో, మూడవసారి కలిసినప్పుడు ఎలా ప్రచారము చేయాలో ఈ ప్రణాళికలో Guidelines (మార్గదర్శకాలు) ఇవ్వబడినవి. మీరందరు తమ తమ జమాఅత్‌లలో ఈ ప్రణాళిక ప్రకారము ప్రచారకులకు శిక్షణ ఇప్పించండని తామందరితో నేను మనవి చేస్తున్నాను. జజాకుముల్లాహ్.

**వర్తమాన ఖలీఫా దుఆ:**

ప్రచారములో అన్నిటికంటే పెద్ద విజయము మనకు వర్తమాన ఖలీఫా దుఆల ఫలితముగా లభించునని నేను చివరగా చెప్పదలచితిని. కావున స్వయంగా దుఆల వైపు చాలా దృష్టిసారిస్తు ఎల్లప్పుడు వర్తమాన ఖలీఫాకు దుఆ కొరకు వ్రాస్తు వుండండి.

దీని గురించి హుజూరె అఖ్దస్ గారి ఒక ఉపదేశముతో నేను నా ఉపన్యాసమును ముగించెదను. ఇన్‌షాఅల్లాహ్.

హుజూరె అఖ్దస్ ఇట్లనిరి.

"నిస్సందేహంగా ఖిలాఫత్ అల్లాహ్ తఆలా తరపున ఒక బహుమానము. దీని కృతజ్ఞతలో భాగంగా వర్తమాన ఖలీఫా మాటలను మేము విన్నాము, ఆచరించాము అనే భావాలతో పాటించవలెను. ఎందుకనగా విధేయతలో ఉత్తమ స్థాయికి చేరిన వారి మేలు కొరకు వర్తమాన ఖలీఫా దుఆలు అధికంగా ఆమోదించబడుతాయనే విషయము యదార్థము."

ఇంకా హుజూరె అఖ్దస్ ఇట్లనిరి.

"కనుక నేను మీకు కూడ ఉపదేశించునదేమనగా వర్తమాన ఖలీఫా మాటలను వినగానే తక్షణమే వాటిని ఆచరించడం ప్రారంభించండి."

(ఇజ్తిమా అన్సారుల్లాహ్-ఇండియా 2016)

అల్లాహ్ తఆలా తన కృపానుసారము వర్తమాన ఖలీఫా పట్ల సంపూర్ణ విధేయత వహించుటకు మనందరిని అనుగ్రహించుగాక! ఆమీన్.

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, గౌరవనీయ ఖలీఫాలు, జమాఅత్ వివిధ పత్రికల పఠనపు ప్రాముఖ్యత

అనువాదము: ఒక నిరక్షరాస్య జాతి వద్దకు దానిలో నుండియే ఒక వ్యక్తిని ప్రవక్తగా చేసి నియమించిన వాడే అల్లాహ్. (అతడు నిరక్షరాస్యుడైనను) వారికి అల్లాహ్ ఆదేశాలను వినుపించును. వారిని పరిశుభ్రపరచును. వారికి గ్రంథము, వివేకము నేర్పును. వారు ఇంతకు పూర్వము స్పష్టమగు దుర్మార్గములో నుండిరి.

శత్రువును మేము నిదర్శనములతోనే ఓడించాము.
ఖడ్గము పనిని మేము కలముతోనే చేసి చూపించాము.

గౌ॥ సభాధ్యక్షులు గౌరవనీయులైన శ్రోతలారా! అస్సలాము అలైకుమ్ వరహ్మతుల్లాహి వబరాకతుహు. నా ఉపన్యాస శీర్షిక "హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, గౌరవనీయ ఖలీఫాలు, జమాఅత్ వివిధ పత్రికల పఠనపు ప్రాముఖ్యత"అని మీరు విన్నారు.

గౌరవనీయులైన శ్రోతలారా! ఇస్లాం సత్యము, రక్షణ, వైభవము కొరకు అల్లాహ్ తఆలా రెండు కాలములను, ఇద్దరు అహ్మద్‌లను నిర్ణయించాడు. ప్రథమ కాలములో అసలైన అహ్మద్ ద్వితీయ కాలములో ప్రతిరూపమైన అహ్మద్. ఇస్లాం మొదటి కాలములో ధర్మము పూర్తి అయినది. ద్వితీయ ఆకలములో ధర్మ ప్రచార సంపూర్ణత గులాం అహ్మద్ గారి ద్వారా కాలవసి వున్నది. ఈ ద్వితీయ కాలమును సత్యమైన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం తీవ్ర అశాంతి కాలమని చెప్పగా ముస్లిం సమాజమునకు ఎదురయ్యే అన్నిటికంటే పెద్ద కుట్రలు అనగా దాజ్జల్, యాజూజ్, మాజూజ్ అవతరణ కాలమని సూచించారు. దీనికి తోడు ఈ కుట్రలను పారదోలుటకు మహా గొప్ప పదవిని అలంకరిస్తు తన నిజమైన దాసుడు అవతరించునని శుభవార్త అందిస్తు అతని దుఆలు, ఆధ్యాత్మిక శుభముల వలన దజ్జాల్ కరిగిపోవును. తద్వారా ఇస్లాం ఒక భద్రమైన, చెక్కు చెదరని కోటలో సురక్షితంగా వుండునని తెలిపిరి. ఈ భవిష్యవాణి హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం రాకతో పూర్తి అయినది. వారిట్లు తెలిపిరి.

మసీహ్ అవతరించే సమయమిది, మరొకరిది కాదు.
నేను రాకపోయినచో మరొకరు అవతరించేవారు.
నిర్ణీత సమయములో ఆకాశము నుండి వచ్చిన నీటిని నేను.
నేను దేవుని కాంతిని, ఈ కాంతితోనే పగలు ఉదయించెను.

ఇంకా ఇట్లనిరి. "పవిత్ర ఖుర్ఆన్ కొరకు మూడు మహిమలు గలవు. అది మన యజమాని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా అవతరించినది. అనుచరులు రిజియల్లాహు అన్‌హుమ్ ద్వారా అది ప్రపంచములో వ్యాపించినది. వాగ్దత్త మసీహ్ ద్వారా దాని అనేక దాగి వున్న జ్ఞానములు స్పష్టమైనవి. ఎందుకనగా ప్రతి పనికి ఒక ఘడియ నియమించి వున్నది. ఆకాశము నుండి అది అవతరించినట్లే దాని కాంతి ఆకాశమునకు చేరినది. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలములో దాని ఆజ్ఞలు పూర్తి అయినవి. అనుచరులు రిజియల్లాహు అన్‌హుమ్ హయాంలో దాని ప్రతి ఒక్క కోణము ప్రచారము పొందెను. వాగ్దత్త మసీహ్ కాలములో దాని ఆధ్యాత్మిక ప్రాముఖ్యతలు, విజ్ఞానముల స్పష్టత పరిపూర్ణమైనది."

(బరాహీనె అహ్మదియ్యహ్–ఐదవ భాగము–రూహాని ఖజాయిన్ సంపుటి 21 పుట 66 హాషియహ్)

ప్రియమైన సభికులారా! వారి అవతరణ అహ్మద్ నామ వైభవము. ఇస్లాం విజయము, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్పతనము, పవిత్ర ఖుర్ఆన్ ప్రాధాన్యతను ప్రపంచవ్యాప్తంగా బహిర్గతము చేయుటకు వారి చేతిలో విద్యలు, విజ్ఞానములు, జ్ఞానములు, వాస్తవాలు, రహస్యములు, నిదర్శనములు, సంకేతముల నిధులను అల్లాహ్ తఆలా తెరిచెను. ఈ విషయమును తెలుపుతు హజ్రత్ మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"దేవుడు నాకు పవిత్ర ఖుర్ఆన్ జ్ఞానములను ప్రసాదించాడు. నన్ను సముద్రము వలె జ్ఞానములు, విజ్ఞానములతో పూరించెను. నాకు పదే పదే సువార్తవాణి ద్వారా ఇట్లు తెలిపెను. ఈ యుగంలో దైవ జ్ఞానము, దైవ అవగాహనలో నీ జ్ఞానము, అవగాహనకు సమానంగా ఎవరు లేరు."

(జరూరతుల్ ఇమామ్–రూహాని ఖజాయిన్ సంపుటి 13 పుట 502

ఇంకా వారికి దైవవాణి ద్వారా ఇట్లు తెలుపబడెను. "**ఫక్‌తుబ్ వల్‌యుత్‌బ వల్ యుర్సల్ ఫిల్ అర్జి**" అనగా నువ్వు రాయి, దానిని ప్రచురించి, ప్రపంచమంతటా పంపించబడును.

(తజ్కిరహ్ పుట 40 ముద్రణ 2004 నజారత్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్)

ఇంకా వారికి ఈ దైవవాణి కూడ అందినది. "**సఅజ్‌అల్ లక సహూలతన్ ఫీ కుల్లి అమ్‌రిన్**" అనగా త్వరలోనే నేను నీ కొరకు ప్రతి విషయములో సౌకర్యము కల్పించెదను.

గౌ॥ సభికులారా! అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను సముద్రము వలె పవిత్ర ఖుర్ఆన్ విజ్ఞానములు, విద్యలతో పూరించెను. ఈ విద్యలను, విజ్ఞానములను వ్రాసి, వాటిని ప్రచురించి మొత్తం ప్రపంచానికి అందించుమని ఆదేశించెను. ఈ పనిని పూర్తి చేయుటకు అన్ని రకాల సౌకర్యము కల్పిస్తానని వాగ్దానము చేసి సంతృప్తి కలిగించాడు. వాగ్దానములను పూర్తి చేసే అల్లాహ్ తఆలా పవిత్ర మసీహ్‌కు గొప్ప రచనా శక్తి, ప్రతిభ, ధైర్యము అందించాడు. ఇలాగే ముద్రణ, ప్రచురణ, వ్యాపింపజేయుటకు వివిధ అద్భుతమైన వనరులను ప్రసాదించాడు. ఇదే కాలములో ముద్రణాలయములు అవిష్కరించబడినవి. విభిన్న క్రొత్త క్రొత్త ప్రసార, ప్రచార సాధనాలు అందుబాటులోకి వస్తుండెను. వ **ఇజస్సుహుఫు నుషిరత్** అనగా గ్రంథములు వ్యాపింపజేయబడును అనే అద్భుత దృశ్యము కనిపిస్తుండెను. ఈ విషయమును తెలుపుతు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ (అ) ఇట్లనిరి.

"గ్రంథముల ప్రచురణకు వనరులు అనగా ముద్రణాలయముల గురించి ఇందులో సంజ్ఞ గలదు. మీరు చూస్తున్న విధంగా ప్రచురణకు సాధనాలను సృష్టించిన జాతిని పుట్టించెను. భారత దేశముతో పాటు ఇతర దేశములలో గల ఎన్నో ముద్రణాలయములు వున్నాయి చూడండి. మన పనిలో మనకు సహకరించుటకు, మన ధర్మము, మన పుస్తకములను వ్యాపింపజేయుటకు మన విజ్ఞానములను ప్రతి జాతికి చేరవేయుటకు తద్వారా వాటి వైపు వారు దృష్టి సారించి, సన్మార్గము పొందాలని అల్లాహ్ తఆలా ఇట్లు చేసెను."

(ఆయినా కమాలాతె ఇస్లాం–రూహాని ఖజాయిన్ సంపుటి 5 పుట 473)

మరో చోట వారిట్లు తెలిపిరి. "నా దేవుడు నాకు సువార్తవాణి పంపి, ఇట్లు వాగ్దానము చేసెను. అతడు నాకు ఎంతగా సహకరించుననగా నా రచనలు తూర్పు, పడమరలలో వ్యాపించును. సన్మార్గ నది అలలు కొట్టుకొనును.. తుదకు దాని అలల బుడగలు ప్రజలను ఆశ్చర్యానికి గురి చేయును."

(లుజ్జతున్నూర్. రూహాని ఖజాయిన్ సంపుటి 16 పుట 408)

ఇంకా వారిట్లనిరి. "అల్లాహ్ తఆలా ఈ విధేయుడి పేరు సుల్తానుల్ ఖలమ్ (రచనా చక్రవర్తి) పెట్టి నా కలమును జుల్‌ఫిఖార్ అలీ (ఖడ్గము) అని నిర్ణయించెను."


(అల్ హకమ్ సంపుటి 5 నంబర్ 17 దివి: 22 జూన్ 1901)

ఇంకా ఇట్లనిరి. "అల్లాహ్ తఆలా నాకు శక్తిని ఇవ్వనిదే నేను ఒక్క అక్షరం కూడ వ్రాయలేను. వ్రాస్తున్నప్పుడు అల్లాహ్ ఆత్మ నాలో ప్రవహిస్తున్నట్లు పదే పదే నేను చూశాను. కలము అలసటకు గురగుతుంది కాని ఉత్సాహము మాత్రము తగ్గదు. ఒక్కొక్క అక్షరం దేవుని తరపున వస్తున్నట్లు నేను భావిస్తుంటాను." (మల్ఫూజాత్ సంపుటి 2 పుట 483)

గౌ॥ సభికులారా! ఇది ఖడ్గ సమయము కాదు కలము సమయమని వారు భావించిరి. కావున వారు శత్రువు దేనితో దాడి చేస్తున్నాడో ఆ ఉపాయముతోనే ఎదురించుటకు దానిని వినియోగించారు. అనంతరం దానితో ముక్కలు ముక్కలు చేసిరి. ఈ విషయమును వారిట్లు తెలిపిరి.

"నిశ్చయముగా ఇప్పుడు ఖడ్గము కాక కలము అవసరమున్నదని తెలుసుకోండి. మన వ్యతిరేకులు ఇస్లాం మీద సంధించిన అనుమానాలు, వివిధ రకాల శాస్త్రములు,



EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 7. Thursday, 03 MAR 2022 Issue No. 9.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

కుట్రల రూపంలో అల్లాహ్ తఆలా నిజమైన ధర్మముపై దాడి చేయదలచినందున కలము అయిన ఆయుధము ధరించి ఈ శాస్త్రము, విద్యా ప్రగతి యుద్ధ మైదానములో దిగాలని, ఇస్లాం ఆధ్యాత్మిక ధైర్యము, అంతర శక్తి మహిమ కూడ ప్రదర్శించాలని నాకు శ్రద్ధ కలిగినది. నేను ఈ మైదానమునకు ఎన్నడు అర్హుడిని కాలేదు. కాని అల్లాహ్ తఆలా నా లాంటి బలహీన వ్యక్తి హస్తమున అతని ధర్మ గౌరవము బహిర్గతము కావాలని కోరి నన్ను కరుణించెను. ఇదంతా అల్లాహ్ తఆలా అనుగ్రహము మాత్రమే....వాస్తవానికి ఇది అల్లాహ్ తఆలా వివేకమే ఎందుకనగా ఎక్కడైతే అంధుడైన విమర్శకుడు విమర్శిస్తాడో అక్కడే విజ్ఞానముల, విద్యల నిధి వుంటుంది.....దాగి వున్న ఈ రహస్య నిధులను ప్రపంచానికి తెలియజేయుటకు, ఆ ప్రకాశిస్తున్న వజ్రములపై చేయబడుతున్న విమర్శల నుండి దానిని శుద్ధి చేయాలని అల్లాహ్ తఆలా నన్ను పంపినాడు. దుష్టుడైన ప్రతి శత్రువుని విమర్శ మచ్చతో పవిత్ర ఖుర్ఆన్‌ను పరిశుద్ధము, పవిత్రము చేయాలని తద్వారా దాని గౌరవము స్థాపించాలని అల్లాహ్ తఆలా ఇప్పుడు ఎంతో ప్రకోపము, చాలా ఉత్సాహముతో వున్నాడు."

(మల్ఫూజాత్ సంపుటి 1 పుట 59-60, ముద్రణ 1985 ఇంగ్లాండ్)

ఆశాజనులు ముందుకొచ్చినచో వేలాది సంవత్సరముల
నుండి దాగి వున్న నిధులను ఇప్పుడు నేను అందించెదను.

సభికులారా! అల్ కలమ్ అధ్యాయములో అల్లాహ్ తఆలా కలము, సిరా ప్రమాణములు చేసి బహిర్గతపర్చిన భవిష్యవాణీలు నిజమైన రీతిలో మసీహ్ మౌవూద్ కాలములోనే పూర్తి కావలసి వుండెను. ఇస్లాం ప్రచారమైన ఈ పవిత్ర కర్తవ్యమును పూర్తి చేయుటకు వారు తమ జీవితములోని ప్రతి క్షణంను వినియోగించారు. వారు నడుచుకుంటు సైతం పుస్తకములను రచించేవారు. సీరతుల్ మహ్దీ పుస్తకములోని సంపుటి ఒకటి 23వ కథనములో ఇట్లు వ్రాసి వున్నది. "వారు తరచుగా రచిస్తు నడిచేవారు కూడ. అనగా నడుచుకుంటూ వ్రాసేవారు. సిరా ఒక చోట పెట్టి దాని దగ్గరి నుండి వెళ్తున్నప్పుడు కలము మొనను సిరాలో ముంచేవారు. వ్రాస్తు తమ రచనను చదివేవారు కూడ." ఇంతటి కఠోర శ్రమతోనే వారు పుస్తకములను రచించారు. వాటిని చూసి ప్రపంచము ఆశ్చర్యమునకు గురవుతుంది. రాత్రి మూడు మూడు గంటల వరకు రచనలో నిమగ్నమై వుండేవారు. చలి కాలమైనను ఎండ కాలమైనను ఏ ఆటంకము ఈ దైవ యంత్రానికి అడ్డు రాలేదు. హజ్రత్ డాక్టర్ మీర్ ముహమ్మద్ ఇస్మాయీల్ (రజి) గారిట్లు తెలిపిరి. ఒక రోజు తీవ్ర వేసవిలో కొందరు సభ్యులు మధ్యాహ్నము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గృహములోనికి ప్రవేశించిరి. అక్కడ హుజూర్ రచిస్తుండిరి. ఆ గదిలో గాలి పంకా లేకుండెను. హుజూర్ ఒక గాలి పంకా పెట్టించుకోండి తద్వారా హుజూర్‌కు కొంత సౌకర్యము కలుగుతుందని కొందరు వేడుకొనిరి. హుజూర్ (అ) ఇట్లనిరి. దాని ఫలితము ఏముంటది మనిషికి నిద్ర వస్తుంది. తద్వారా అతడు పని చేయలేడు. వేడి వలన ప్రజలు ఉడుకుతున్న చోట మేము పని చేయదలచితిమి."

(సీరతుల్ మహ్దీ సంపుటి 2)

సభికులారా! దీనితో మనకు తెలియునది ఏమనగా వారు (అ) ఎంతో శ్రమించి ఇస్లాం సత్యము కొరకు క్రొత్త భూమ్యాకాశములు సృష్టించిరి. ఆ నూతన ప్రపంచ చంద్రుడు, నక్షత్రములు జీవితము ప్రసాదించే వారి అరబి, ఉర్దు, పారసీక రచనలే. 88 పుస్తకములు సుమారు 11 వేల కంటే అధిక పుటలలో గల 23 సంపుటిలలో ముద్రించబడినవి. పాతిక వ్యాసములు, 300 కరపత్రములు, 700 ఉత్తరులు మల్ఫూజాత్ ప్రవచనముల 10 సంపుటిలు అదనంగా గలవు. ఈ మహిమాన్విత 88 పుస్తకములలోని 11 పుస్తకములకు సమాధానములు వ్రాసినచో, పవిత్ర ఖుర్ఆన్ విజ్ఞానములు, వివిధ సత్యములకు పోటీకి వచ్చినచో వేలాది రూ॥ల బహుమాన చాలంజ్ ఇవ్వబడెను. కాని నేటి వరకు పోటీకి దిగే అనుగ్రహము ఎవరికి లభించలేదు.

ఎంత చెప్పినా పరీక్షించుటకు ఎవరు ముందుకు రాలేదు.
ప్రతి వ్యతిరేకుణ్ణి పోటీకి పిలిచినాము.
శత్రువును మేము నిదర్శనములతోనే ఓడించాము.
ఖడ్గము పనిని మేము కలముతోనే చేసి చూపించాము.

గౌ॥ శ్రోతలారా! ప్రాణము ప్రసాదించు ఈ రచనల ప్రాముఖ్యత, ప్రయోజనమును ప్రస్తావిస్తు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

ముహమ్మదీయ మసీహ్ ద్వారా వెలువడిన ప్రాణ దాత రచనల శుభము వల్లనే ఒక ప్రపంచము ఇహ పరలోక జీవిత పిలుపుతో ప్రయోజనము పొందుతున్నది. దశాబ్దాల శవములు మరొక్కసారి ప్రాణము పోసుకుంటున్నవి. ఇలా జరగడం అనివార్యమయ్యెను. ఎందుకనగా ఇస్లాం గత 13 శతాబ్దముల లో వారి రచన గురించి మాత్రమే వైభవోపేతుడైన అల్లాహ్ ద్వారా "విజయము పొందిన వ్యాసము" అనే పట్టా లభించెను. మరొక్కసారి ఇట్లు శుభవార్త అందెను. "నీ రచనలలో ప్రతి ఒక్క అంశమున్నది. కవులకు ఇందులో ప్రవేశము లేదు. **కలామున్ ఉఫ్‌సిహత్ మిల్లదున్ రబ్బిన్ కరీఇన్** (భవిష్యవాణీల కాపీ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) పుట 62, తజ్కిరహ్ పుట 508,558) అనగా నీ రచనలలో దేవుని ద్వారా ఉన్నత సాహిత్యము పూరించబడెను"

(హఖీఖతుల్ వహీ–రూహాని ఖజాయిన్ సంపుటి 22 పుట 106) (సందేశము సయ్యద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ – రూహాని ఖజాయిన్ కంప్యూటరైజ్డ్ ఎడీషన్ 10-8-2008)

గౌ॥ శ్రోతలారా! ఈ దైవ సహాయము పొందిన రచనల ఆకర్షణ ప్రజలను తమ వైపు ఆకర్షించెను. ఆయా అపురూపమైన నిధులను పొందుటకు అంతులేని ఉత్సాహముతో వారి (అ) వైపు పరుగెత్తుకుంటు వచ్చిరి. ఈ రచనలు ఆధ్యాత్మిక వ్యాధులకు ఔషధము, అమృతంలా వుండెను. అసత్య విశ్వాసములు, నీచ భ్రమలకు విషం వలె వుండెను. మృత హృదయములకు జీవితామృతం, సత్యాన్వేషులకు పరిశుద్ధ మైన జలము వలె వుండెను. ఈ రచన మౌలానా నూరుద్దీన్ (రజి) లాంటి ప్రఖ్యాత ధార్మిక విద్యావంతుని ఆధ్యాత్మిక దాహము తీర్చుటకు కారణమయ్యెను. మౌలానా అబ్దుల్ కరీం (రజి) వంటి గొప్ప సాహిత్య, అద్భుత ప్రసంగీకుని ఆధ్యాత్మిక దాహమును తీర్చుటకు పనికి వచ్చెను. హజ్రత్ మౌలానా అబ్దుల్ కరీం రాజేకీ (రజి) వంటి గారిట్లు అభిప్రాయపడిరి. నవాబ్ ఖాన్ తహ్‌సీల్దార్ గారు ఒకసారి హజ్రత్ మౌలానా నూరుద్దీన్ గారితో ఇట్లడిగిరి. మౌలానా! మీరు ఇంతకు ముందే గొప్ప ఆధ్యాత్మికులు. మీకు హజ్రత్ మిర్జా గారి బైఅత్ ద్వారా ఏ ప్రయోజనము కలిగినది? బదులుగా హజ్రత్ మౌలానా గారిట్లనిరి. హజ్రత్ మిర్జా గారి బైఅత్‌తో నాకు అనేక లాభములు కలిగినవి. కాని వాటిలోని ఒక్క లాభము ఏమనగా నాకు గతములో హజ్రత్ పవిత్ర ప్రవక్త దర్శనము స్వప్నములో అయ్యేది. కాని ఇప్పుడు నేరుగా అగుతుంది."

(హయాతె నూర్ రచన షేఖ్ అబ్దుల్ ఖాదిర్ మాజీ సౌదాగర్‌మల్ పుట 194)

గౌ॥ శ్రోతలారా! భారత దేశములోని ఒక ప్రముఖ ధార్మిక పండితులు మౌల్వీ హసన్ అలీ (రజి) గారిట్లనిరి. 1894 సం॥లో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) బైఅత్ చేసిరి. ధార్మిక సేవల వలన వారు భారత దేశములో చాలా ప్రాచుర్యం పొందిరి. మిర్జా గారి బైఅత్‌తో మీకు ఏమి లభించినది? అని ఎవరో ఒకరు వారిని అడిగిరి. వారిట్లు సమాధానమిచ్చిరి. "నేను శవముగా వుంటిని. ఇప్పుడు ప్రాణము పోసుకుంటున్నాను....నా హృదయములో ఇప్పుడున్న పవిత్ర ఖుర్ఆన్ గౌరవము, నా హృదయములో ఇప్పుడున్న హజ్రత్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవము గతములో లేకుండెను. ఇదంతా హజ్రత్ మిర్జా గారి వల్లనే సాధ్యమైనది."

(తాయీదె హఖ్ రచన మౌల్వీ హసన్ అలీ. తృతీయ ముద్రణ 23 డిసంబర్ 1932. అల్లాహ్ బఖ్‌ష్ స్టీమ్ ప్రెస్ ఖాదియాన్ పుట 79)

సభికులారా! నేడు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ప్రాణము ప్రసాదించు బోధనలు, విప్లవాత్మక లిటరేచర్‌ను చదివిన వారు తమలో ఆధ్యాత్మిక విప్లవము, పవిత్ర మార్పుతో పాటు నూతన జీవితము పొందుదురు. ఎందుకనగా ఈ రచనల వెనుక దేవుని శక్తి, హస్తమున్నది. ఈ జీవితము ప్రసాదించు అమృతం వేలాది మంది ఆధ్యాత్మిక దాహమును తీర్చెను.

(తదుపరి సంచికలో )

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz